# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 345, | పేజీలు -12 | ఆదివారం - 19 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## దళారీలను నమ్మి మోసపోవద్దు

- వీఐపీ దర్శనాల పేరుతో భక్తులను మోసం చేస్తున్న దళారులు
- టీటీడీ, మంత్రుల కార్యాలయాల అధికారులమని నమ్మబలుకుతున్న కేటుగాళ్లు
- దళారుల మాటలు నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి

2లో

## ఒకవైపు అడ్డుకుంటూ.. మరోవైపు బంద్‌లో పాల్గొంటారా?

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రవ్యాప్త బంద్ ఆందోళనలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

బీసీ రిజర్వేషన్లు ఆగడానికి బీజేపీనే కారణమని ఆరోపణ

గవర్నర్ సంతకం చేయకుండా బిల్లును కేంద్రానికి పంపారన్న మంత్రి

బంద్‌లో పాల్గొంటూ బీజేపీ డ్రామాలు ఆడుతోందని విమర్శ

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును



అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొంటూ డ్రామాలు ఆడుతోందని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో మిగతా..2లో

# కవిత కొడుకు పొలిటికల్ ఎంట్రీ!?

## బీఆర్ఎస్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోంది




హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కుటుంబం నుంచి మరో తరం రాజకీయ ఎంట్రీ ఖాయంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత ప్రస్తుతం జాగృతి సంస్థ అధ్యక్షురాలిగా తన కార్యాచరణ కొనసాగిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన బీసీ బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తన మద్దతుదారులతో కలిసి కవిత ధర్నా చేసారు. అయితే, ఆ ధర్నాలో కవిత కుమారుడు ప్రత్యక్షమయ్యారు. బీసీ అనుకూల నినాదాలు చేయటంతో.. ఒక్క సారిగా రాజకీయ చర్చ అటు మళ్లింది. కవిత కుమారుడు ధర్నాలో పాల్గొనటం ఆసక్తి కరంగా మారుతోంది.

42 శాతం రిజర్వేషన్ల సాధన డిమాండ్‌తో బీసీ సంఘాలు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నిరసనల్లో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత శనివారం ఉదయం ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. ఆమె కుమారుడు ఆదిత్య సైతం పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తల్లితో పాటే నిరసనల్లో పాల్గొన్న ఆదిత్య.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని ప్లకార్డు చేతబూని నినాదాలు చేస్తూ కనిపించాడు. "కేవలం మా అమ్మ మాత్రమే పోరాటం చేస్తే సరిపోదు.. ప్రతి ఇంటి నుండి అందరూ బయటకు వచ్చి రిజర్వేషన్ల కోసం పోరాడాలి. బీసీ రిజర్వేషన్లు స్థానిక ఎన్నికలకు ఎంతో అవసరం" అనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. బీఆర్ఎస్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందంటూ కవితను ఆమె తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో నొచ్చుకున్న ఆమె ఎమ్మెల్సీ పదవితో పాటు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో.. విదేశాల్లో చదువుకున్న ఆదిత్య ఇటీవలే ఇండియాకు రాగా.. అనూహ్యంగా బంద్, ధర్నాల్లో పాల్గొనడం గమనార్హం. దీంతో 20 ఏళ్లకే కవిత కొడుకు పొలిటికల్ ఎంట్రీకి రెడీనా? అనే చర్చ నెట్టింట జోరుగా నడుస్తోంది.

బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కుమారుడు మిగతా..2లో

# దేశం నుంచి మావోయిజాన్ని తరిమికొడతాం..

## ఇది నా గ్యారెంటీ: ప్రధాని మోదీ

- దేశంలో మావోయిస్టు ఉగ్రవాదాన్ని త్వరలోనే అంతం చేస్తామన్న ప్రధాని మోదీ
- ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని స్పష్టం చేసిన ప్రధాన మంత్రి
- గత 72 గంటల్లో 303 మంది నక్సలైట్లు లొంగిపోయారని వివరణ
- గత ప్రభుత్వాల హయాంలో 'అర్బన్ నక్సల్స్' మావోయిస్టులను కాపాడారంటూ విమర్శ
- ఒకప్పుడు 125 జిల్లాల్లో ఉన్న మావోయిజం ఇప్పుడు 11 జిల్లాలకే పరిమితమైందని వెల్లడి



ఢిల్లీ: భారతదేశం త్వరలోనే మావోయిస్టు ఉగ్రవాదం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని, ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మావోయిస్టుల హింస ముగింపు దశకు చేరుకుందని ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధిని అడ్డుకుంటూ, పేద గిరిజనులు, రైతులు, గ్రామస్థుల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టు హింసపై ప్రధాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొందరు బాధితులు ఢిల్లీ వచ్చి, తమ గోడును వినిపించుకోవడానికి ఏడు రోజులు పడిగాపులు కాశారని గుర్తుచేశారు. మిగతా..2లో

# నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపించారన్న ఈటల

తమిళనాడు తరహాలో సర్వే చేసి బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను వంచించాయని విమర్శ



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల విషయంలో తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, ఎక్కడైనా చర్చకు సిద్ధమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. మిగతా..2లో




2లో

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

- రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక
- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్

# విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

## ఏపీ అభివృద్ధి అజెండాగా.. మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

- మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటన
- ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యావిధానాలపై అధ్యయనం
- పలువురు ఆస్ట్రేలియా మంత్రులు, పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు



అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి మిగతా..2లో

## బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు.. స్పందించిన డీకే శివకుమార్

- మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే సహకరిస్తామన్న డీకే



2లో

- ఆమె అడిగితే గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామని వ్యాఖ్య
- బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడి



2లో

## దుమ్మురేపిన దసరా కొనుగోళ్లు.. ఎలక్ట్రానిక్స్, కార్‌ల సేల్స్ అదుర్స్..

- కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు సామాన్యుడికి మేలు
- జీఎస్టీ రేటు తగ్గింపుల వల్ల తగ్గిన పన్నుల ప్రయోజనాలు దేశ ప్రజలకు అందాయం
- దసరా ముందు వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలు జోరుగా సాగాయి
- "ప్రభుత్వం 54 రోజువారీ వినియోగ వస్తువులను నిశితంగా పరిశీలిస్తోంది

## సర్కారు బడుల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

నర్సరీ నుంచి 4వ తరగతి వరకు కొత్త పాఠశాలలు

వాటిలో పాలు, అల్పాహారం అందించేలా ప్రణాళికలు

వచ్చే ఏడాదికి సిద్ధం చేయాలి: సీఎం



హైదరాబాద్: నర్సరీ నుంచి 4వ తరగతి వరకు మరింత నాణ్యమైన విద్యను అందించేలా నూతన పాఠశాలలను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వాటిల్లో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు ఉండాలని, చిన్నారులకు పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. తన నివాసంలో ఆయన విద్యాశాఖపై సమీక్షించారు. ఈ కొత్త పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సర్కారు బడుల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తొలిదశలో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని మిగతా..2లో

## ఏఐ రెండంచుల కత్తి...

మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం: ఎంఐటీ నిపుణుడి హెచ్చరిక

ఏఐని మంచి, చెడు రెండింటికీ వాడొచ్చన్న ఎంఐటీ నిపుణుడు నీల్ థాంప్సన్




2లో

ఏఐ ఎప్పుడూ 100 శాతం కచ్చితమైనది కాదని వ్యాఖ్య

## ఎంతో చేసినా నోబెల్ రాలేదు: ట్రంప్

### పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు..



2లో

పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ వివాదాన్ని సులువుగా పరిష్కరిస్తానన్న ట్రంప్

ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ఆపేశానని వెల్లడి

భారత్-పాక్ మధ్య శాంతి నెలకొల్పింది కూడా తానేనని పునరుద్ఘాటన

## ఏఐ రెండంచుల కత్తి...

### మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం: ఎంఐటీ నిపుణుడి హెచ్చరిక

యుద్ధాల్లో ఏఐ వాడకంపై నియంత్రణ లేకపోతే పెను ముప్పు తప్పదని హెచ్చరిక

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రజలకు శక్తినిచ్చే అద్భుతమైన సాధనమని, అయితే దాన్ని మంచికి, చెడుకు కూడా ఉపయోగించే ప్రమాదం ఉందని ఎంఐటీకి చెందిన నిపుణుడు నీల్ థాంప్సన్ హెచ్చరించారు. ఏఐ అనేది రెండంచులు ఉన్న కత్తిలాంటిదని, దాని వాడకాన్ని బట్టి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఎన్డీటీవీ నిర్వహించిన 'వరల్డ్ సమ్మిట్ 2025'లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీటీవీ ప్రతినిధి శివ్ అరూర్‌తో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో థాంప్సన్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఎదురయ్యే కొన్ని భయానకమైన పరిస్థితులను ఉదహరించారు. "ఏదైనా ఒక సంస్థపై అసంతృప్తిగా ఉన్న ఒక వ్యక్తి, ఏఐని ఉపయోగించి ప్రతీకారంగా లక్షలాది చెడు ఈమెయిల్స్ పంపితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అలాగే, నిజమా కాదో తేల్చుకోలేని రీతిలో మీ ఈ-మెయిల్ బాక్సు నిండిపోతే అది ఎంత భయంకరంగా ఉంటుంది?" అని ఆయన ప్రశ్నించారు. కంప్యూటర్ల శక్తి పెరిగేకొద్దీ, వాటిని నియంత్రించడం ఒక పెద్ద సవాలుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని అంగీకరిస్తూనే, ఉద్యోగాల భద్రతపై ఆందోళనలను ప్రస్తావించారు. ఏదైనా ఒక ఉద్యోగం ఆటోమేషన్ అవుతుందంటే దాని అర్థం ఉంటే, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి, వాటిని పూర్తిగా అమలు చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. దీనికే ఆయన "ఏఐ లాస్ట్ మైల్ కాస్ట్" అని అభివర్ణించారు. కొత్త ఆలోచనల కోసం ఏఐని వాడటం అద్భుతమే అయినా, అది వంద శాతం కచ్చితమైనది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. "ఏఐ చేసే చిన్న పొరపాట్లు కూడా ఊహించని తీవ్ర నష్టాలకు దారితీయవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. యుద్ధ క్షేత్రంలో ఏఐ వాడకంపై తలెత్తే నైతిక సందిగ్ధాల గురించి కూడా థాంప్సన్ మాట్లాడారు. "రెండు దేశాల మధ్య యుద్ధం లేదా మార్కెట్‌లో ప్రత్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పుడు, వారు తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో, నిర్ణయాలు తీసుకోవడంలో మానవ ప్రమేయం ఆలస్యానికి కారణమవుతోందని భావిస్తే, ఆ నియంత్రణను ఏఐకి వదిలేసే ప్రమాదం ఉంది. ఇది నిజంగా పెను సవాళ్లను సృష్టిస్తుంది. దీనిని ఎలా నియంత్రించాలనే దానిపై మనం తీవ్రంగా ఆలోచించాలి" అని థాంప్సన్ వివరించారు. ఈయన ఎంఐటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లో ఫ్యూచర్‌టెక్ రీసెర్చ్ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఎంతో చేసినా నోబెల్ రాలేదు: ట్రంప్

### పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు..

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఇప్పుడు పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు. ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణ జరుగుతోందన్న విషయం నాకు తెలుసు. నేను తలుచుకుంటే ఆ సమస్యను పరిష్కరించడం చాలా తేలిక. ఇది నా తొమ్మిదో లక్ష్యం అవుతుంది. ప్రస్తుతానికి నేను అమెరికాను నడపాలి, కానీ యుద్ధాలను పరిష్కరించడం నాకిష్టం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, అణ్వశక్తి దేశాలైన భారత్-పాకిస్థాన్ మధ్య శాంతిని నెలకొల్పింది తానేనని ట్రంప్ మరోసారి తన పాత వాదనను వినిపించారు. అయితే, ఆయన వాదనను గతంలోనే భారత ప్రభుత్వం గట్టిగా ఖండించింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది. ఇంత చేసినా నాకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను ఎనిమిది యుద్ధాలను ఆపాను. రువాండా, కాంగో, భారత్-పాకిస్థాన్ వంటి ఎన్నో వివాదాలు పరిష్కరించాను. ప్రతిసారి, 'ఈ యుద్ధం ఆపితే మీకు నోబెల్ బహుమతి వస్తుంది' అని అనేవారు. కానీ నాకు రాలేదు. ప్రాణాలు కాపాడటం తప్ప నాకు వేరే విషయాలపై ఆసక్తి లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనకంటే ముందున్న ఏ అధ్యక్షుడు ఒక్క యుద్ధాన్ని కూడా ఆపలేదని, తాను మాత్రం కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని ఆయన పేర్కొన్నారు.

## దుమ్మురేపిన దసరా కొనుగోళ్లు..

## ఎలక్ట్రానిక్స్, కార్ల సేల్స్ అదుర్స్..

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు సామాన్యుడికి మేలు చేశాయని కేంద్రమంత్రులు చెప్పారు. జీఎస్టీ రిఫార్మ్స్‌ను మీడియాతో పంచుకున్నారు. జీఎస్టీ రేటు తగ్గింపు వల్ల తగ్గిన పన్ను ప్రయోజనాలు నేరుగా ప్రజలకు అందాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హైలైట్ చేశారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్‌లతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. దసరా ముందు వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలు జోరుగా సాగాయని ఆమె చెప్పారు. "ప్రభుత్వం 54 రోజువారీ వినియోగ వస్తువులను నిశితంగా పరిశీలిస్తోంది. వాటిలో ప్రతిదానిలోనూ, సంస్కరణల వల్ల కలిగే పన్ను ప్రయోజనం తుది వినియోగదారునికి చేరిందని మేము కనుగొన్నాము. (ప్రధానమంత్రి దీపావళి బహుమతి అందించబడింది)" అని ఆమె చెప్పారు. కొన్ని సందర్భాల్లో వ్యాపారాలు ఊహించిన దాని కన్నా మరింత ఎక్కువగా సాగాయని, జీఎస్టీ రేట్ల తగ్గింపు వినియోగదారులకు అందించామని నిర్మలా సీతారామన్ చెప్పారు. గత నెలలో ప్రభుత్వం జీఎస్టీ రేట్లను తగ్గించింది. నిత్యావసర వస్తువులతో పాటు టీవీలు, రిఫ్రిజిరేటర్ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు కార్ల ధరలు భారీగా తగ్గాయి. తగ్గిన ధరలు సెప్టెంబర్ 22న, నవరాత్రి ప్రారంభంలో అమలులోకి వచ్చాయి. జీఎస్టీ కోతల వల్ల సామాన్యుడి వద్ద డబ్బులు మిగిలాయని, వాహనాల కొనుగోలు ఎక్కువగా జరిగిందని ఆర్థిక మంత్రి చెప్పారు. ద్విచక్ర అమ్మకాలు గతేడాదితో పోల్చితే 5.5 శాతం పెరిగాయని, ద్విచక్ర వాహనాలు 21.6 లక్షల యూనిట్లకు చేరుకుందని, సెప్టెంబర్ లో కార్ల వంటి ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 3.72 లక్షలుగా ఉన్నాయని ఆమె చెప్పారు. సెప్టెంబర్ నెలలో హీరో మోటార్స్ తన అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసిందని వెల్లడించారు. సెప్టెంబర్ 22న జీఎస్టీ సంస్కరణలు ప్రారంభమైన మొదటి రోజే ఏసీ అమ్మకాలు రెట్టింపు అయ్యాయని, టీవీ అమ్మకాలు 30-35% పెరిగాయని కేంద్ర మంత్రి హైలైట్ చేశారు. నవరాత్రి సందర్భంగా వాహన అమ్మకాలు పెరిగాయని, మారుతి సుజుకి మొదటి ఎనిమిది రోజుల్లో 1.65 లక్షల కార్లను విక్రయించినట్లు వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. మహీంద్రా అమ్మకాలు 60 శాతం పెరిగాయని, టాటా 50,000 వాహనాలను విక్రయించిందని, ఎలక్ట్రానిక్ రంగం కూడా అన్ని రికార్డులు బద్దలు కొట్టిందని గోయల్ చెప్పారు. ఈ ఏడాది రూ. 20 లక్షల కోట్ల విలువైన అదనపు ఎలక్ట్రానిక్ వినియోగం ఉంటుందని ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ అంచనా వేశారు. ఈ ఏడాది ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు 25శాతం పెరిగాయని చెప్పారు.

## దళారీలను నమ్మి మోసపోవద్దు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవల పేరిట అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మోసగాళ్లు తమను టీటీడీ కార్యాలయంలో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని ఛైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. దర్శన టికెట్లు, వసతి గదుల కోసం కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా ప్రయత్నించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు టీటీడీ ఒక ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిందని ఆయన వెల్లడించారు. ఎవరైనా మధ్యవర్తులు తమను సంప్రదిస్తే, భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## నా మాట తప్పయితే

## రాజకీయ సన్యాసం తీసుకుంటా

మొదటి పేజి తరువాయి

బీసీ బంద్‌లో భాగంగా జూబ్లీ బస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తుచేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని, 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కాకి లెక్కలు చెప్పడమేనని విమర్శించారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని ఈటల విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు. "తమిళనాడులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు సమగ్ర సర్వే జరిపి, ఆ నివేదికను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం వల్లే అక్కడ రిజర్వేషన్లు పక్కాగా అమలవుతున్నాయి. తెలంగాణలో కూడా అదే విధానాన్ని పాటించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని, ఆయన కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని ఈటల గుర్తుచేశారు. మాదిగ రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. "బీసీలు యాచించే స్థాయిలో లేరు, శాసించే స్థాయికి ఎదగాలి. ప్రాంతీయ పార్టీలతో ఆ కుటుంబాలకే అధికారం దక్కుతుంది తప్ప బీసీలకు మేలు జరగదు" అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## సర్కారు బడుల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

మొదటి పేజి తరువాయి

కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని సూచించారు. ఆట స్థలం, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని, అందుకు విద్యాశాఖ పరిధిలోని స్థలాలను గుర్తించాలన్నారు. సరైన సౌకర్యాలు లేని బడులను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. సమావేశంలో సలహాదారులు కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఉన్నత విద్యామండలి నివేదిక

రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా తాను బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి కావడంతో ఆచార్య బాలకిష్టారెడ్డి మండలి వార్షిక ప్రగతి నివేదికను శుక్రవారం సీఎంకు అందజేశారు. ప్రవేశాల కౌన్సెలింగ్‌లో సంస్కరణలు, డిగ్రీ సిలబస్ మార్పు తదితర అంశాలను ఆయన సీఎంకు వివరించారు. మండలి పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## దేశం నుంచి మావోయిజాన్ని తరిమికొడతాం..

మొదటి పేజి తరువాయి



వారిలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారు కూడా ఉన్నారని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 'అర్బన్ నక్సల్స్' రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని మావోయిస్టుల దారుణాలను కప్పిపుచ్చారని మోదీ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గిందని ప్రధాని తెలిపారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 125 జిల్లాల్లో ఉన్న మావోయిస్టుల ప్రభావం, ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైందని వివరించారు. వాటిలో కూడా అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి కేవలం 3 జిల్లాలు మాత్రమేనని స్పష్టం చేశారు. గడిచిన 72 గంటల్లోనే 303 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో రూ.1 కోటి వరకు రివార్డు ఉన్న కీలక నేతలు కూడా ఉన్నారని వెల్లడించారు. "వీరంతా సాధారణ నక్సలైట్లు కాదు. వారంతా ఇప్పుడు రాజ్యాంగంపై నమ్మకంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నారు" అని మోదీ అన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైందన్నారు. ఒకప్పుడు మావోయిస్టుల అడ్డాగా ఉన్న బస్తర్ వంటి ప్రాంతాల్లో ఇప్పుడు గిరిజనులు 'బస్తర్ ఒలింపిక్స్' నిర్వహిస్తున్నారని, ఇది ఒక సాంస్కృతిక పునరుజ్జీవనానికి సంకేతమని పేర్కొన్నారు. మావోయిస్టు హింసతో దెబ్బతిన్న ప్రాంతాల్లో ఈ ఏడాది దీపావళి భిన్నంగా, ప్రశాంతంగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మావోయిస్టు ఉగ్రవాదం నుంచి దేశానికి విముక్తి కలిగే రోజు ఎంతో దూరంలో లేదని, ఇది తన గ్యారెంటీ అని ప్రధాని పునరుద్ఘాటించారు.

## ఒకవైపు అడ్డుకుంటూ.. మరోవైపు బంద్‌లో పాల్గొంటారా?

మొదటి పేజి తరువాయి

బీసీ జేఏసీ ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి రేత్‌ఫైల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని కొండా సురేఖ స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము చట్టసభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేశాం. గవర్నర్ గారు ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారు" అని ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి కొండా సురేఖ విమర్శించారు.

## కవిత కొడుకు పొలిటికల్ ఎంట్రీ!?

మొదటి పేజి తరువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కుమారుడు రాజకీయ ఎంట్రీ ఇప్పుడు చర్చగా మారుతోంది. తెలంగాణ వ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ బంద్‌కు బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. బంద్ కు మద్దతుగా ఖైరతాబాద్ చౌరస్తాలో జాగృతి నేతలతో కలిసి ధర్నా చేశారు కవిత. ఖైరతాబాద్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఇదిలా ఉండగా... బీసీ బంద్‌లో కవిత పెద్ద కుమారుడు ఆదిత్య కూడా పాల్గొన్నారు. తల్లితో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొన్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో.. కవిత కోసం కుమారుడు వచ్చారా.. లేక, రాజకీయంగా తొలి అడుగు నేడు పడిందా అనే చర్చ రాజకీయంగా మొదలైంది. అటు ఏపీలో షర్మిల సైతం తన కుమారుడు రాజకీయ ఎంట్రీకి పావులు కదుపుతున్నారు. ఇదే విధంగా కవిత సైతం తన కుమారుడికి లైన్ క్లియర్ చేస్తున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇక.. కవిత బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని కవిత పేర్కొన్నారు.

### బెంగళూరు రోడ్లపై కిరణ్ మజుందార్ షా పోస్టు..

## స్పందించిన డీకే శివకుమార్

బెంగళూరు: బెంగళూరు నగర రోడ్లపై ఇటీవల వ్యాఖ్యలు చేసిన బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షాకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కౌంటర్ ఇచ్చారు. మజుందార్ షా రహదారులను అభివృద్ధి చేయాలనుకుంటే తాము సహకరిస్తామని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆమె వచ్చి అడిగితే రహదారుల మీద ఉన్న గుంతలను పూడ్చేందుకు నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు. బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రహదారుల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఇటీవల బయోకాన్ పార్కుకు వచ్చిన ఒక విదేశీ విజిటర్ బెంగళూరు నగరంలోని రోడ్లపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని మజుందార్ షా అన్నారు. ఈ పోస్టు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. బెంగళూరు రోడ్లపై బ్లాక్‌బక్ కంపెనీ సీఈవో రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఒక పోస్టు పెట్టారు. పారిశ్రామికవేత్తల వరుస పోస్టుల నేపథ్యంలో కాంగ్రెస్ నేత స్పందించారు.

## ధాన్యం కొనుగోళ్లపై ఏపీ సర్కార్ కీలక ఆదేశం..!

## రైతులకు పండగే..!

అమరావతి: ఏపీలో ఈసారి ఖరీఫ్ రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఈ మేరకు పలు జాగ్రత్తలు తీసుకుంటోంది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో విమర్శలు రాకుండా అధికారుల్ని సమన్వయం చేస్తూ పలు ఆదేశాలు ఇస్తోంది. ఇందులో భాగంగా ఇవాళ పౌరసరఫరాల కార్పోరేషన్ ఆధ్వర్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలో సదస్సు నిర్వహించారు. ఇందులో వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటు మిల్లర్లకు హెచ్చరికలూ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ సూచించారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జేసీలు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక SOP విడుదల చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని మంత్రి మనోహర్ చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో "హాయ్' పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్‌సిఐ కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

### కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య..

## ఆదుకుంటానన్న కేటీఆర్

హైదరాబాద్: పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ కిన్నెర వాద్య కళాకారుడు దర్శనం మొగులయ్యకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. ఆరోగ్యం, ఇంటి స్థలం సమస్యలతో ఇబ్బంది పడుతున్న మొగులయ్యకు అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన మొగులయ్య, తన కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మొగులయ్య యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కొంతకాలంగా తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నానని మొగులయ్య చెప్పడంతో కేటీఆర్ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొందరు వ్యక్తులు సృష్టిస్తున్న ఇబ్బందులను మొగులయ్య కేటీఆర్‌కు వివరించారు. వారు కోర్టు కేసులతో వేధిస్తున్నారని, తాను నిర్మించుకున్న చిన్న గదిని సైతం కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన కేటీఆర్, అక్కడికక్కడే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు కేటాయించిన భూమి విషయంలో న్యాయం చేయాలని, ఆయనకు, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని సూచించారు. న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా పార్టీ తరఫున సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు అడవుల్లో కిన్నెర వాయించుకునే తనను గుర్తించి, ప్రపంచానికి పరిచయం చేసింది నాటి ముఖ్యమంత్రి కేసీఆరే అని మొగులయ్య గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అందించిన ప్రోత్సాహం వల్లే తనకు పద్మశ్రీ పురస్కారం దక్కిందని, ఆయన చేసిన మేలును ఎప్పటికీ మరువలేనని కృతజ్ఞతలు తెలిపారు.

### జూబ్లీహిల్స్ లో మారుతున్న లెక్కలు..

## కలిసొచ్చేదెవరికి..!!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ బై పోల్ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికలో గెలుపు మూడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇప్పటికే మూడు పార్టీల నేతలు ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని సంఘాలు తమ అభ్యర్థులను బరిలోకి దింపాలనే నిర్ణయం ఇప్పుడు పార్టీలకు సవాల్ గా మారుతోంది. టీడీపీ బరిలో లేకపోవటంతో ఎవరికి కలిసి వస్తుందనే అంచనాలు మొదలయ్యాయి. ఇప్పటికే స్థానిక సమీకరణాలు స్పష్టంగా ఉన్నాయి. గెలుపు పైనా క్రమేణా క్లారిటీ వస్తోంది. జూబ్లీహిల్స్ లో గెలుపు ఇప్పుడు అధికార కాంగ్రెస్ కు సవాల్ గా మారుతోంది. ఇక్కడ అభ్యర్థి విషయంలో సీఎం రేవంత్ తొలి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరించి.. నవీన్ యాదవ్ ను ఖరారు చేసారు. ఇదే సమయంలో ఎంఐఎం నిర్ణయం సైతం కీలకంగా మారింది. సామాజిక సమీకరణాల తో పాటుగా ప్రస్తుత పరిణామాలు తమకు అనుకూలంగా మారుతాయని కాంగ్రెస్ భావిస్తోంది. కాగా, ముగ్గురు మంత్రులకు జూబ్లీహిల్స్ బాధ్యతలు అప్పగించారు. పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ సెంటిమెంట్ అస్త్రం ప్రయోగిస్తోంది. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ ప్రచారంలోకి దిగారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇక.. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ హామీల విషయంలో మోసం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు. ఇక.. బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ టీడీపీ పోటీ చేయటం లేదు. 2023 లో ఆ పార్టీ మద్దతుదారుల ఓటింగ్ కాంగ్రెస్ కు పోలయినట్లు విశ్లేషణలు ఉన్నాయి. ఇప్పుడు ఎవరికి కలిసి వస్తాయనే అంశం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో, సర్వే నివేదికల ఆధారంగా పార్టీలు గెలుపు కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి.

## సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్ల నష్టం..

అమరావతి: న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్ మోహన రావుతో కలిసి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇక, మంత్రి నారాయణ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఒక్కో నెల ఒక్కొక్క థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.. గాలి కాలుష్యం వల్ల ప్రతి ఏటా ప్రపంచంలో 70 లక్షల మంది చనిపోతున్నారు అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. ఇక, శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత రోగాలతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. గాలి కాలుష్యం తగ్గింపునకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.. ప్రజా రవాణాను ప్రోత్సహించాలి, చెట్లను నాటడంతో పాటు సోలార్ విద్యుత్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సూపర్ జీఎస్టీలో సోలార్ విద్యుత్ పై జీఎస్టీ భారీగా తగ్గించారు.. సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్లు నష్టం జరుగుతున్నా.. ప్రజల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో డ్రింకింగ్ వాటర్, పారిశుధ్యం, డ్రైనేజీలు, రోడ్లకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందిస్తామని పొంగూరు నారాయణ చెప్పుకొచ్చారు.

## విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

మొదటి పేజి తరువాయి

నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# వంగూరి వాచకం- నవరత్నాలు

1.ప్రవాహమై పరుగెత్తేను నది
సముద్రం వైపు
ఉబలాటంతో తట్టునుగా సిరి
సంపన్నుల తలుపు

2.సుస్తులు తొలగించే ఔషధం
కలిగించేది ఆనందం
ఆస్తులు అమ్మించే కౌశలం
మిగిలించేది దురంతం

3.వైవిధ్య జీవనం
సహజీవన ప్రకృతి
వైరుధ్య ఛేదనం
నరపీడన వికృతి

4.పెళ్ళంటే ముడులు మూడు
అడుగులు అయితే ఏడు
ఫోటోలు వీడియోలు చూడు
అటూఇటూ తిప్పి కొట్టుడు బోలెడు

5.కొంపలు కూల్చానని
విర్రవీగితే ఎలా
దుంపలు తెంచేవారిని
మరిచెదవు ఏలా

6.ఎన్ని నీళ్లు పోసినా
కలుపు పంట పండుతుందా
ఎన్ని సార్లు వడపోసినా
విషం అమృతం అవుతుందా

7.అరణ్యాలు నాశనం
చేసిన నరులు
జనారణ్యాన సహజీవనం
చేస్తున్న వానరులు

8.నవ్వే కదా అని నిర్లక్ష్యమేల
వయ్యారమొలికించేది అదే కదా
విశ్వామిత్రుడిని విలవిలలాడించింది
మేనక నవ్వేనని మరువవు కదా

9.దీపాలు వెలిగిస్తే
తొలిగేది చీకటి
లోపాలు అధిగమిస్తే
కలిగేది పురోగతి.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్



## సైబరాబాద్ మహిళా , శిశు భద్రతా విభాగం మహిళలు, పిల్లల భద్రత, రక్షణ

-సంక్షేమం కోసం కృషి..డిసిపి సృజన కరణం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టి యు) గచ్చిబౌలి, మాధాపూర్, నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు పిటా కేసులు నమోదు చేసారు, ఐదు మంది బాధితులను రక్షించి, ఆరుగురి నిందితులను అరెస్ట్ చేసారు. రాత్రి వేళలలో జరిగిన ప్రత్యేక దాడులలో జీడిమెట్ల, కూకట్‌పల్లి, కెపిహెచ్‌బీ, నార్సింగి పరిధిలో ఆరుగురి ట్రాన్స్‌జెండర్లు, 12 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. అలాగే మానవ అక్రమ రవాణా, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు, సోషల్ మీడియా హరాస్‌మెంట్ తదితర అంశాలపై 150 మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్‌లైన్ 1098, ఎమర్జెన్సీ 100, సైబర్ క్రైమ్స్ 1930 వంటి సేవల ప్రాముఖ్యతపై వివరించారు.షిటీమ్స్ మొత్తం 135 డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి, 44 మంది అసభ్య ప్రవర్తనలో పాల్గొన్న వారిని పట్టుకుని, చిన్న కేసులు నమోదు చేశారు. వారందరికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అదనంగా మహిళల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించారు.ప్రివెంటివ్ చర్యలలో భాగంగా 72 అవగాహన కార్యక్రమాలు, 3 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్, సిడిఈ డబ్ల్యూ సెంటర్ సెంటర్‌లో భార్యాభర్తల మధ్య వివాదాలపై 38 కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చి, వారిని మళ్లీ కలిపేందుకు ప్రయత్నించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం గుమ్మడిదలలో బంద్ విజయవంతం

-బీసీ సంఘాల పిలుపుకు బీఆర్ఎస్ నాయకుల పూర్తి మద్దతు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గుమ్మడిదలలో బీసీ సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన బంద్ విజయవంతంగా జరిగింది. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం మండలంలోని వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, రవాణా వ్యవస్థ తాత్కాలికంగా నిలిచిపోయాయి. బంద్ కార్యక్రమానికి గుమ్మడిదల మండల బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కోర్టు కేసుల వెనుక దాగిపోతుంది. ఇది ప్రజల విశ్వాసానికి భంగం అని విమర్శించారు.అనంతరం బీసీ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు కలిసి బొంతపల్లి కమాన్ వద్ద రాస్తారోకో నిర్వహించి, నినాదాలతో ప్రభుత్వం వైఖరిని వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సంజీవరెడ్డి, కౌశిక్ గౌడ్, తుపాకుల రాజు, ఇతర బీఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల కోసం దద్దరిల్లిన శేరిలింగంపల్లి

-టిఆర్పి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్ పిలుపు మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో బంద్ ఘన విజయ వంతంగా జరిగింది.శేరిలింగంపల్లి టీఆర్పీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ నాయకత్వంలో శేరిలింగంపల్లి లోని పలు ప్రాంతాలలో కార్యకర్తలు, ప్రజలు బంద్ లో ఉత్సాహంగా టిఆర్పీ కార్యకర్తలు భారీగా ర్యాలీగా వీధులలోకి దిగి నినాదాలతో ప్రాంతం మార్మోగించారు. బందు సందర్భంగా షాపులు వ్యాపార సముదాయాలు రహదారులు పూర్తిగా మూతపడ్డాయి ప్రజలు ఏకమై బీసీల హక్కుల కోసం పోరాటం ఆగదు టిఆర్పి తో సాగుతుంది అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు బండారి విజయలక్ష్మి, ఏంఐజి సంగమ్మ, యాదమ్మ, లింగయ్య, శ్రీనివాస్, వాసుకి, మంగుబాయి, అనిత, పద్మ, నాయకులు, ప్రశాంత్, శ్రీనివాస్, రాజు, రమణ రాజు, సందీప్, కొమురయ్య, రాములు, శ్రీరాములు, కంపాటి రాము, వంగపల్లి కుమార్, బిక్షపతి బసవతారక నగర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు అనీష్ రెడ్డి వివాహానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన

-ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దంపతులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి తన కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసి తమ కుమారుడు అనీష్ రెడ్డి వివాహానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని సీఎం అధికార నివాసంలో జరిగిన భేటీలో అంజిరెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ.. తమ కుమారుడు అనీష్ రెడ్డి వివాహం ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో ఘనంగా జరగనుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివాహ వేడుకకు హాజరవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఆశీస్సులు అందజేశారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి సతీమణి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్‌లో బీసీ జేఏసీ నేతల బంద్

-బీసీ హక్కుల సాధనలో

ప్రతి బీసీ ఒక సైనికుడిగా మారాలంటూ పిలుపు




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ బస్ డిపో ఎదుట బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించారు. బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, బోయిని మహేష్ యాదవ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాధవరావు, పట్టాభి, దేవేందర్ దాస్, నాగులు, గోపి, అనిల్ యాదవ్, శివరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బీసీ వర్గాల హక్కుల కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..రాష్ట్రంలో బీసీ వర్గాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రిజర్వేషన్లు పెంచాలని, బీసీ సంక్షేమానికి మరింత నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల సమగ్ర అభివృద్ధి సాధనే తమ ఉద్యమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి బీసీ వ్యక్తి సైనికుడిలా ముందుకు రావాలి అని రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. బంద్ కార్యక్రమం ప్రశాంతంగా ఉత్సాహంగా సాగగా స్థానిక ప్రజలు కూడా బీసీ జేఏసీకి మద్దతు తెలిపారు

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



లోకల్ గైడ్ లక్షెట్టిపేట: లక్షెట్టిపేట అక్టోబర్ 18:: బీసీ వ్యతిరేక అగ్రకులాలకు చెందిన నాయకులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేశారని బీసీ సంఘాల నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు శనివారం మున్సిపాలిటీలోని ఉత్కూర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో బిసి ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్, పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు అంకతి రమేష్, మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చిప్పకుర్తి నారాయణ, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు తొగరి రాజు, మాల మహానాడు నాయకులు మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలు .కుల సంఘాలు.



జడ్చర్ల అక్టోబర్ 18( లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని బీసీ బంద్ లో భాగంగా బీసీ నాయకులు అన్ని పార్టీల వారు బిసి సంఘాలకు పూర్తి మద్దతు ఇచ్చారు. నోటి కాడికి వచ్చిన ముద్దను పాడు చేసినట్లు బీసీ బిల్లు ను ఖరాబు చేయడం జరిగింది. కోర్టులో కొట్టివేయడం జరిగింది. ఇప్పుడు బీసీలంతా ఐక్యమత్యంతో తమ బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని లేకుంటే తీవ్ర ఆందోళన తప్పదని బీసీ సంఘాలు పూర్తి సహకారం తెలపడం జరిగింది. ఇందులో భాగంగా చిరు వ్యాపారులు. వ్యాపారులు తమ షాపులను మూసి బీసీలకు నీరసంగా తెలపడం జడ్చర్ల నియోజకవర్గం లో వివిధ నాయకులు బంద్ లో పాల్గొనడం బంద్ పాటించడం జరిగింది. కిరాణా షాపుల వారు వివిధ వ్యాపారులు ముందుకొచ్చి బంద్ ప్రకటించారు. జడ్చర్లలో బిజెపి. కాంగ్రెస్. మరియు టిఆర్ఎస్ సీపీఎం సిపిఐ అన్ని పార్టీలు బీసీ బందులో బంద్ కు పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. ప్రతి పార్టీ నుంచి బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ రిజర్వేషన్లు 42 శాతం బీసీ బిల్లు స్థానిక ఎలక్షన్లలో రావాలంటు. బీసీ నాయకులు మాట్లాడారు. రిజర్వేషన్లు బిసి ప్రతిపాదికంగా తమ బీసీ రిజర్వేషన్లను ప్రకటించకుంటే ధర్నాలు. ఉద్యమాలు జరుగుతాయని బీసీ నాయకులు అన్ని పార్టీల బీసీ నాయకులు తమ గళాన్ని వినిపించారు. జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్య కూడలిలో ధర్నా సమావేశాలు పెట్టి తమ నిరసనను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఎడ్ల బాలవర్ధన్ గౌడ్. బాలకృష్ణ. జగదీష్ ముదిరాజ్. నవీన్ కుమార్. శివ శంకర్ రెడ్డి. శ్రీనివాస్ గౌడ్. శేఖర్. గోపాల్. మహిళా సంఘాల నాయకులు రేణుకమ్మ. మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ. మరియు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిసి రిజర్వేషన్ 42% అమలు చేయాలని బీసీ సంఘాలు ప్రకటించిన బంద్ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. అనంతరం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే వారికి సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని. అప్పుడే వారికి విద్య ఉద్యోగ రంగాల్లో తగిన ప్రాధాన్యం. ప్రాతినిధ్యం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బంద్ విజయవంతం కావాలని ప్రభుత్వం బీసీల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ సంఘాల నాయకులు నినాదాలు చేస్తూ. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బీసీల హక్కుల సాధన కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ కు దరఖాస్తు చేసుకోండి



గద్వాల, లోకల్ గైడ్ :ఓపెన్ టెన్త్, ఇంటర్ (2025-26)లో చదవడానికి ఆసక్తి గలవారు అక్టోబర్ 23 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓపెన్ స్కూల్, ఇంటర్ విధానం ద్వారా విద్యను కొనసాగించడం వల్ల చదువును మధ్యలో ఆపివేసిన వారికి, ఉద్యోగులు, గృహిణులు, లేదా ఇతర బాధ్యతల కారణంగా సాధారణ పాఠశాలలకు హాజరుకాలేకపోయిన వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని అన్నారు. టాస్ తెలంగాణ ఓపెన్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ (2025-26) విద్యా సంవత్సరానికి జిల్లాలో 1780 మందికి అవకాశం కల్పించగా, ఇప్పటివరకు కేవలం 1065 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థులు 2025 అక్టోబర్ 23వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. జిల్లాలోని 17 సెంటర్లలో (పాఠశాలలు, కళాశాలల్లో) దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించబడిందని, విద్యార్థులు సమయానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, విద్యార్థులు వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. టాస్ ద్వారా ఇచ్చే సర్టిఫికెట్లు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం అలాగే ఉన్నత విద్యకు కూడా సమానంగా ఉపయోగ పడతాయని ఆయన వివరించారు.ఈ నేపథ్యంలో, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో. స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ. నవ పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. ధర్నా నిర్వహించడం నవాబుపేట బంద్ ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న బిసి బంద్.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలంలో బెంగళూరు హైవేపై మానవహారం నిర్వహించిన జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలానికి చెందిన అన్ని పార్టీల నాయకులు. బిసి సంఘాల నాయకులు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన యువత. బిసి బంద్ కు పూర్తి మరియు సంపూర్ణ మద్దతు ప్రకటించిన నాయకులు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి.



జడ్చర్ల అక్టోబర్ 18( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కొర్ర తాండా గ్రామపంచాయతీలోని. బదిలీ తండాకు చెందిన మేగ్యా నాయక్(57) సంవత్సరాలు. అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువ నేత చింపోడు అభిమన్యు రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా ఐదు వేల 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్. మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్. రంగ్యా నాయక్. జెంబ్లా నాయక్.సంగ్యా నాయక్.చందర్.శంకర్.రాములు.లక్ష్మణ్. వాల్య.రాజు.నరసింహా.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. యువసేన సభ్యులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపినే

- జెడ్పి మాజీ చైర్ పర్సన్,

కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత.




గద్వాల, లోకల్ గైడ్ :బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపినే అని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆరోపించారు. బీసీలపై బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ప్రవర్తనను నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలుపరిచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి గద్వాల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ చేపట్టి ఏరియా ఆసుపత్రి, రాజీవ్ మార్గ్, చేపల మార్కెట్, క్రిష్ణారెడ్డి బంగ్లా మీదుగా గాంధీ చౌక్, వైఎస్ఆర్ కూడలి, ఆర్టీసి బస్టాండ్, క్రిష్ణవేణి చౌక్ ర్యాలీగా చేరుకుని బంద్ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని, ఆ పార్టీ నైజాం రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశం మొత్తం తెలిసిందని సరిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటూ అఖిలపక్షం బీసీ జేఏసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ బీసీల వైపు ఉద్యమించడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని, బీసీలకు న్యాయం జరిగేంత వరకు తమ ఉద్యమం కొనసాగించేందుకు బీసీలు ఐక్యతగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సరిత పేర్కొన్నారు. ప్రజాస్వామికమైన డిమాండ్ కోసం చేపట్టిన బీసీ బంద్ కు ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ బహుజన కులాలు మద్దతుగా బిసి బిడ్డలు బిసి రిజర్వేషన్ల కోసం ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాలని సరిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సీనియర్, యువజన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన బీసీ ల బంద్ ప్రభావం.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలో మొదలైన బీసీల బంద్ ప్రభావం. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు. మరియు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు. బిసి జేఏసీ ఇచ్చిన బంద్ విజయవంతం చేయాలని శనివారం రోజు తెల్లవారుజామున 5 గంటలకు పోలేపల్లి సేజ్ కి సంబంధించిన బస్సులను సిగ్నల్ గడ్డ ప్రాంతంలో ఆపేసిన మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య. జడ్చర్ల సిగ్నల్ గడ్డ ప్రాంతంలో ఉదయం ఐదు గంటలకు పోలేపల్లి సేజ్ కి సంబంధించిన బస్సులను ఆపి ధర్నా నిర్వహించడం జరిగింది. ఏ బండ్లను కూడా వెళ్ళనివ్వకుండా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్ కాటేమోని దేవా ( శంకర్). కోట్ల ప్రశాంత్ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోటారెడ్డి. మరియు కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు జడ్చర్ల బంద్.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్): రాష్ట్రవ్యాప్తంగా శనివారం రోజు బీసీ ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు జడ్చర్ల నియోజకవర్గం. వివిధ వ్యాపార సంస్థలన్నిటిని మరియు పాఠశాలలను. వివిధ వ్యాపార లావాదేవీలు అన్నింటిని బందు కార్యక్రమంలో పాల్గొన్న జేఏసీ నాయకులు. వివిధ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొదుగల్ యాదయ్య. తెలంగాణ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మ్యాదరి మాసన్న. తెలంగాణ చర్మకారుల సంక్షేమ సంఘం నాయకులు కృష్ణయ్య. బీసీ సంఘం నాయకులు షీనన్న. ఫకీరుల సంఘం అధ్యక్షులు జహంగీర్ భాష. వీరు బందులో పాల్గొని జయప్రదం చేయడానికి సహకరించిన అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు

# ఎంపీ రఘురాం రెడ్డి గారి నిధులతో..

మంగళ గూడెం స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును

ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం రూరల్: రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో మంగళ గూడెం గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా..స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి గారు, ఎంపీ రఘురాం రెడ్డి స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. పల్లెలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కన్నేటి అనిల్, భోజడ్ల వెంకటయ్య, ఉసికల కాటయ్య, కొప్పుల నాగేశ్వరరావు, వేము శ్రీను, వీరెల్లి సత్యనారాయణ, చంద్ర గాని వెంకన్న, రావుల నరసింహారావు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీజేపీ లకు లేదు



ఖమ్మం జిల్లా కూసుమంచి,: లోకల్ గైడ్ : బీసీ లకు మద్దత్తు గా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో బంద్ సంపూర్ణం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై ఈరోజు జరిగిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాపంద, మాస్ లైన్, సిపిఐ, టిడిపి, బీసీ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి దుకాణ సముదాయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసివేయించారు. తదనంతరం బస్టాండ్ సెంటర్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మహమ్మద్ ఆసిఫ్ పాషా( బి ఆర్ ఎస్), ఎడవెల్లి రమణారెడ్డి( సిపిఐఎం), బజ్జూరి వెంకటరామిరెడ్డి, ఐ వెంకన్న( న్యూ డెమోక్రసీ), శీలం రామకృష్ణ (బీసీ సంఘం) బారి మల్సూరు( యాదవ సంఘం), ఆజాద్( మాస్ లైన్), నలగాటి రామనాథం( టిడిపి), మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ బిజెపిల వైఖరిని విమర్శించారుతెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ లు పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొనడం బీసీలను మభ్య పెట్టడమే, రిజర్వేషన్ తరహా బీసీ రిజర్వేషన్లపై ముందుకు వెళ్లకపోవడం బిజెపి వైఖరి తేటతెల్లమవుతుంది.అసెంబ్లీ, కౌన్సిల్ లలో బిల్లులు పాస్ చేసి కేంద్రంపై కొట్లాడకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుంది అఖిలపక్షాలు ముందున్నా ఢిల్లీలో పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు రాకపోవడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనం.ఈ రెండు జాతీయ పార్టీలు బీసీ లను వంచిస్తున్నాయని. కాంగ్రెస్ బిజెపిలు దొందు దొందేనని, బీసీ రిజర్వేషన్ల పెంపు పై వీటికి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, సిపిఐఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు, మల్లెల సన్మతారావు, బిక్కసాని గంగాధర్, కొక్కిరేణి వెంకన్న,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చెరుకుపల్లి వీరయ్య ,మాతంగి రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బానోత్ కిషన్ నాయక్,బానోతు భిక్షం నాయక్,కొమ్ము వెంకటేశ్వర్లు, నలగాటి నాగేశ్వరరావు, గోపే రాము, వడిత్య బాలకృష్ణ, టి డి పి నాయకులు గోవింద ఎల్లయ్య మాస్ లైన్ నాయకులు చేపల సత్యనారాయణ, రేపాకుల శివలింగం, బీసీ నాయకులు దాసరి వెంకన్న,కట్ల నాగేశ్వరావు,మక్కపల్లి రామకృష్ణ ,ఐ ఎఫ్ టి యు కార్మిక వర్గ నాయకులు గోపె రవి ,కనకం గోపాల్, భానోత్ లింగ, సైదులు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ల సాధనలో న్యాయవాదులు ముందుండాలి.

# రాష్ట్ర బంద్ ర్యాలీలో పాల్గొన్న వరంగల్ న్యాయవాదులు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ.

బి.సి ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్.




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తరతరాలుగా చాకిరి చేస్తున్న బి.సి కులాలకు న్యాయంగా దక్కాల్సిన వాటా సాధన పోరాటంలో న్యాయవాదులు ముందుండాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన న్యాయవాదులు బి.సి రిజర్వేషన్ల సాధనలో కూడా ముందుండాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం శనివారం నిర్వహించిన బంద్ సందర్భంగా వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించి వారు మాట్లాడిన అనంతరం మేమెంత మందిమో మా వాటా కావాలని, రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటు లో బిల్లు పెట్టాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు పార్లమెంటు, అసెంబ్లీ, రాజ్ భవన్, రాష్ట్రపతి భవన్ లను ముట్టడిస్తామని, ఆ భవనాల్లో తిష్ట వేసిన ఆధిపత్య కులాల వారిని కదిలించనంత కాలం బి.సి హక్కులను సాధించలేమని, ఆ దిశగా బి.సి ఉద్యమ నాయకత్వం ముందుకు




సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ సమాజమైన బి.సి లకు పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గమని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా కోసం గత 70 ఏండ్లుగా బి.సి నాయకులు, బి.సి సమాజం పోరాటం చేస్తున్నా ఆధిపత్య వర్గాల పార్టీలకు చలనం లేదని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం దేశ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేశారని, కుల జనగణన చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో వాటా కోసం నిరహార దీక్షలు, పాదయాత్రలు చేసిన ఆధిపత్య పాలకుల్లో చలనం లేదని విమర్శించారు. మండల్ కమీషన్ అమలుకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు తెలంగాణ రాష్ట్రం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా కూడా కేసులు వేసి అడ్డుకుంటున్నారు. ఆధిపత్య వర్గాల వారికి మేలు చేసే ఇ డబ్ల్యు ఎస్ లాంటి చట్టాలను రాత్రికి రాత్రే తీసుకొచ్చే ఆధిపత్య పాలకవర్గాలు బి.సి రిజర్వేషన్ల కోసం మాత్రం చట్టం చేయడం లేదని, బి.సి ల ఓట్లతో గద్దెనెక్కుతున్న పాలకులు బి.సి లకు వాటా ఇవ్వడానికి మాత్రం అడ్డుకాలు వేస్తున్నారని అన్నారు. చట్టంలో సవరణలు చేయడం ద్వారనే తమిళనాడు తో సహా పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లు పెంచారని పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి న్యాయపరమైన అడ్డంకులు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలతో పాటు అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా మాత్రమే బి.సి లకు రిజర్వేషన్లు సాధ్యమవుతాయని అన్నారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమకారులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, పార్టీలకు అతీతంగా ఐక్య ఉద్యమాలు చేస్తే స్థానిక సంస్థలతో పాటు చట్ట సభల్లో వాటాసాధించగలమని అన్నారు. ఆనాడు మండల్ కమీషన్ అమలుకు మద్దతుగా నిరాహార దీక్ష చేసిన మాన్యశ్రీ కాన్షిరామ్ లాగా నేటి బి.సి రిజర్వేషన్లకు మద్దతుగా ఎస్సీ, ఎస్టీలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రమేష్ తో పాటు,న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, తీగల జీవన్ గౌడ్, ఆనంద్ మోహన్, గునిగంటి శ్రీనివాస్, మైదం జయపాల్, చింత సాంబశివరావు, ఇజ్జగిరి సురేష్, కూనూరు రంజిత్ గౌడ్, గుడిమల్ల రవికుమార్, గంధం శివ, వేణుగోపాల్, లడే రమేష్, నల్ల పరమాత్మ, జగన్ మోహన్ రెడ్డి, జి విద్యాసాగర్ రెడ్డి, రామగౌని నర్సింగరావు, వసంత్, యాక స్వామి, డి.సునీల్, చింత నిఖిల్, రామనాథం, మద్రి రాజు, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి, కుడా మాజీ చైర్మన్ సంఘం శెట్టి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, శ్రీధర్ రాజు, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు చుక్కయ్య, డాక్టర్ విజయలక్ష్మి, సుశీల తదితరులు ధర్నా వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి బి.సి ల ఐక్య ఉద్యమాలు వర్ధిల్లాలని, పార్లమెంటులో బి.సి రిజర్వేషన్ల బిల్లును పెట్టాలని నినాదాలు చేసారు.

# తెలంగాణ సెంట్రల్ జేఏసీ పిలుపుకు

-శేరిలింగంపల్లి ఆర్.సి.పురంలో

సంపూర్ణ బంద్..అన్ని పార్టీల ఏకగ్రీవ మద్దతు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీల ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా జరిగింది. శేరిలింగంపల్లి, రామచంద్ర పురం ప్రాంతాలలో బంద్‌ను పూర్తిగా పాటించారు. బీహెచ్ఈఎల్ రామచంద్ర పురం ఆర్టీసీ బస్ డిపో ముందు ధర్నా నిర్వహించగా ఒక్క బస్సు కూడా డిపో బయటకు రాలేదు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం తదితర పార్టీలు బంద్‌కు మద్దతు తెలిపాయి. పఠాన్ చేరు నియోజకవర్గ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి చారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు. బంద్‌లో బీసీ అభిమానులు, కార్యకర్తలు, ఆర్టీసీ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని, హైకోర్టు తీర్పు తర్వాత సుప్రీం కోర్టులో న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..ఈ బంద్ ప్రారంభం మాత్రమే, బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా, వైద్య రంగాలలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సాయన్న, నర్సింగ్ ముదిరాజ్, సంగమ్మ, బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, బీసీ కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని బంద్‌ను సంపూర్ణ విజయవంతం చేశారు.

# బి.సి రిజర్వేషన్ల సాధన కై తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం

**పెరిక కుల సంఘం అధ్యక్ష-కార్యదర్శులు సోమిశెట్టి శ్రీనివాస్,రామినేని రాజేష్.**




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ జిల్లాలో శనివారం నిర్వహించిన ఈ బంద్ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా పెరిక కుల సంఘం, బీసీ సంఘాల జె.ఏ.సి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ ని ఉద్దేశించి హనుమకొండ జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్ష-కార్యదర్శులు సోమిశెట్టి శ్రీనివాస్,రామినేని రాజేష్ లు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.సోమిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగల ఫలితంగా కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను ఆధిపత్య కులాల వారు కుట్ర పూరితంగా అడ్డుకోవడం మానుకోవాలని, సామాజిక న్యాయంలో భాగంగా విద్య , ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బి.సి లకు దక్కాల్సిన న్యాయమైన వాటాను అడ్డుకోవడం సరికాదని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెరిక సంఘీయులు కీలకపాత్ర పోషించిన తరహాలో బి.సి రిజర్వేషన్ల సాధనలో కూడా ముందుంటామని అన్నారు. రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా సంఘీభావంగా అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర నాయకులు కీత విజయ్ కుమార్,చింతం ధనుంజయ,జిల్లా నాయకులు రామినేని రాజేష్ కుమార్, శ్రీధర్ల ఈశ్వర్ కుమార్,అచ్చ జగన్,సంఘని నాగార్జున,దొంగరి శ్రీనివాస్,చిట్టిబొమ్మల బిక్షపతి,కోడూరు తిరుపతి,నరిశెట్టి సుధాకర్,బేరే దేవేంద్రం,బేరే జనార్ధన్,కుమార్,రాయినేని బిక్షపతి,గోపు రాజు,నరిశెట్టి సమ్మయ్య,రాయినేని లక్ష్మయ్య,మహేందర్, చుంచు రమేష్ వర్మ,గోకే బిక్షపతి,గోకే కుమార్, తో పాటు హనుమకొండ, ఎలుకుర్తి, నీరుకుల్ల,మాధన్నపేట,వెంకటాపురం గ్రామాల నుండి పెద్ద ఎత్తున పెరిక సంఘీయులు పాల్గొన్నారు




# బిసి రిజర్వేషన్ సాధన కోసం ఓబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ లోని అంబేద్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్తూపం వరకు రోడ్డెక్కిన వేలాది మంది విద్యార్థులు, బీసి నేతలు, అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు. మేమెంతో మాకంత వాటా అంటూ నినాదాలు చేసిన బీసీ విద్యాసంస్థలు.హనుమకొండ బాలసముద్రం నుంచి అదాలత్ సెంటర్ వరకు భారీగా ట్రాఫిక్ జాం,విద్యార్థులు అధ్యాపకులు మేధావులతో కిక్కిరిసిన ఓరుగల్లు రోడ్లు,బీసీలకు చట్టసభల్లో 42% రిజర్వేషన్లు కేటాయించే వరకు ఉద్యమం ఆగదన్న సుందర్ రాజ్ యాదవ్. శనివారం రోజు జరిగే బంద్ ఆరంభం మాత్రమే.. అప్పుడు తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేస్తే ఇప్పుడు బీసీలు ఆత్మగౌరవం కోసం మరో పోరాటం చేస్తున్నాం: ఓబీసీ చైర్మన్, మాజీ కుడా చెర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, పార్టీలకతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని వారు తెలియజేశారు.

# బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న శృంగేరి పీఠాధిపతి



నిర్మల్ బీ లోకల్ గైడ్ :బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని శృంగేరి పిఠాధిపతి విధుశేఖర భారతి స్వామి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారిని పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ స్వామికి స్వాగతం పలికి ఆశీస్సులు అందుకున్నారు.. అనంతరం ఆలయ పునర్నిర్మణాన్ని ఎమ్మెల్యే మ్యాప్ ద్వారా స్వామికి వివరించారు.దేశం లో పవిత్ర పుణ్య క్షేత్రం బాసర ను సందర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మీ సూచనలు సలహాలు తమకు ఎంతో అవసరమని స్వామీజీకి తెలియజేశారు. శృంగేరి పీఠాధిపతిగా అమ్మవారి చెంతకు రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. వ్యాసమహర్షి తపస్సు చేసిన ప్రాంతం సరస్వతి అమ్మవారు ఇక్కడ సాక్షాత్తు దర్శనం ఇవ్వడం ఇది ఎంతో పుణ్య భూమి అని స్వామీజీ అన్నారు.

# తిరుమలాపూర్ గ్రామంలో ప్రారంభమైన 69వ రాష్ట్రస్థాయి బాలికల ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఆకట్టుకున్న బాలానగర్ గురుకుల పాఠశాల విద్యార్థినిల మార్చ్ ఫాస్ట్.

అలరించిన రాజాపూర్ కేజీబీవీ విద్యార్థినిల ప్రారంభ నృత్య ప్రదర్శన.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో రాష్ట్రస్థాయి 69వ బాలికల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు శనివారం రోజు ప్రారంభం కావడం జరిగింది. నవంబర్ 13.14.15. వ తేదీలలో ఉత్తర ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పాత పది జిల్లాలకు సంబంధించిన అండర్ 17 విభాగంలో క్రీడాకారుణీలను ఎంపిక చేసి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు పంపేందుకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఇక్కడ ఎంపికైన 12 మందిని ఒక టీం గా చేసి ఉత్తర ప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి అండర్ 17 బాలికల వాలీబాల్ క్రీడా పోటీలకు పంపడం జరుగుతుంది. ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి. మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శారదాబాయి. రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అబ్జర్వర్ శ్రీలత. గవర్నమెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్ పిడి రాములు. రాజాపూర్ మండల ఎంఈఓ సుధాకర్. ఎంపీడీవో విజయలక్ష్మి. ఎం పి ఓ వెంకట్ రాములు. జడ్చర్ల ఎంఈఓ మంజుల దేవి. బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ. రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం. మహబూబ్నగర్ జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు. వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు. క్రీడాభిమానులు విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇది బీసీల సమస్య కాదు. భారతదేశ సమస్య.

జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ.



ఖమ్మం: లోకల్ గైడ్ : 42% బీసీ రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని, బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేయాలని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. బీసీలు సామాజికంగా విద్యా ఉద్యోగ రాజకీయాలలో సమాన అవకాశాలు రాక వెనకబాటుకు గురి అవుతున్నారని, 42% రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి, న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి పార్టీ దొంద వైఖరిని అవలంబిస్తుందని వెంటనే పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ పై చర్చ జరిపి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ఆయన అన్నారు. ఖమ్మం లో తలపెట్టిన బీసీ రాష్ట్ర బంద్ విజయవంతమైందని అన్ని పార్టీలు అన్ని వర్గాల వారు ఈ బందులో పాల్గొని తమ నిరసనను తెలియజేశారని, బందుకు సహకరించిన వ్యాపార వర్గాలకు విద్యాసంస్థలకు అన్ని వర్గాల వారికి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని నేతలు పేర్కొన్నారు.

# బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



జడ్చర్ల అక్టోబర్ 18 (లోకల్ గైడ్):తెలంగాణ బీసీ బంద్ ఇచ్చిన పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ. విద్య. ఉద్యోగపరంగా ఇవ్వాలని బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ 42% రాజకీయ విద్య. ఉద్యోగాల్లో బీసీలకు అవకాశాలు కల్పిస్తామని చెప్పామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిడ్డగా కానప్పటికీ అసెంబ్లీలో 42 శాతానికి సంబంధించిన రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం ఇది ఒక చారిత్రాత్మకమైనదని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీలో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని చెప్పిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉన్న అన్ని అధికారులను కొనసాగించింది. ముందుగా ఆర్డినెన్స్ జారీ చేసింది. 42 శాతం రిజర్వేషన్లు చేయాలని. చేస్తే ఉమ్మడి రాష్ట్రంలో బీసీ నాయకులు అందరూ కూడా పోయి ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి బీసీల పక్షాన నిలబడాలని. కేంద్ర ప్రభుత్వం 8 ఎంపీలు ఎందుకు వద్దంటున్నారో బీసీ సమాజానికి సమాధానం చెప్పాలన్నారు

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ లక్ష్మీదేవికి పీహెచ్డీ

-ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తి



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి ప్రతినిధి): లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని జి.లక్ష్మీదేవిని డాక్టరేట్ వరించింది. రెట్రోవైరల్ వ్యతిరేక మందుల సులువుగా మింగడం కోసం సూత్రీకరణ, అభివృద్ధి, ఘన వ్యాప్తి యొక్క తులనాత్మక మూల్యాంకనం, నానో సస్పెన్షన్స్, సెల్ఫ్- నానోఎమల్సి ఫైయింగ్ డెలివరీ సిస్టమ్స్ ఎస్ఎన్ఈడి)పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శ నం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాతూరి రఘువీర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ లక్ష్మీదేవి వినూత్న సూత్రీకరణ పద్ధతుల ద్వారా డోలుటెగ్రావిర్ (డీటీజీ) యొక్క ద్రావణీయత, జీవ లభ్యతను మెరుగు పరచడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఘన వ్యాప్తి, నానోసస్పెన్షన్స్, వంటి అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు డీటీజీ యొక్క కరగడం, చికిత్సా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని ఆమె పరిశోధన విజయవంతంగా నిరూపించిందన్నారు.డాక్టర్ లక్ష్మీదేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం : లోకల్ గైడ్:వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి



ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు. అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు బహిర్గతం చేయకూడదని దన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలన్నారు. ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్.



జడ్చర్ల అక్టోబర్ 18( లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్ 42 శాతానికి కల్పించాలని నిర్వహించినటువంటి తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని. ఉవ్వెత్తున విజయవంతం చేసినటువంటి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు. పెద్దలు. కార్యకర్తలకు. కుల సంఘాల నాయకులకు. మహిళా నాయకులకు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్. ఇకముందు కూడా ఇదే ఉత్సాహంతో 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు కూడా అలసిపోకుండా నిర్విరామంగా నికార్సైన బి ఆర్ ఎస్ సైనికుల్లా. అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటూ మరోసారి అందరికీ బంద్ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసినారు.

# శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు అర్జున్ రావు



వరంగల్ ( లోకల్ గైడ్ ) : హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని శనివారం రోజున రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు(డైరెక్టర్) కే.అర్జున్ రావు దర్శించుకున్నారు. అనంతరం దేవాలయంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి చేయిస్తామని తెలిపారని దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,డిప్యూటీ డైరెక్టర్ లు నర్సింగ రావు, నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ డి.బుజ్జి వరంగల్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,నందనం మధు శర్మ, సిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా పట్టణంలో బిసి బంద్ సంపూర్ణం



నిర్మల్ : లోకల్ గైడ్ :తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు బిసి సంఘం రాష్ట్ర నాయకులు సుంకేట పోశెట్టి సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. భైంసా పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందర నిరసన తెలిపి వారు మాట్లాడుతూ ధర్నాలు,బస్సులు బంద్ బిసి లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని బిసి వాదాన్ని దేశాన్ని కదిలించేలా బంద్ ను విజయవంతం చేశారని వారు కొనియాడారు.బీసీల సత్తా ఏంటో చూపిస్తు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవో 9పై హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీ లు భైంసా లో నిరసన వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ బిసిల ఆత్మగౌరవం, రాజకీయ రిజర్వేషన్స్ లలో వాటా కోసం ఐక్య పోరాటాలు చేయాలన్నారు. బిసి ఉద్యమానికి ఒక స్వరూపం వచ్చే సమయం ఆసన్నమైందని, స్వార్థ ప్రయోజనాలు వద్దన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని విమర్శించారు. నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా, స్టే విధించి బీసీల హక్కులకు విఘాతం కలిగించారని మండి పడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను వాయిదా వేయడం అన్యాయం అన్నారు. గత 75 ఏళ్లుగా బిసిల రాజ్యాధికారానికి ఆధిపత్య కులాలు, పాలక వర్గాలు అడ్డు పడటం దుర్మార్గం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బిసిలు ఐక్యమై ఒక శక్తిగా అవతరించడం ఎంతో ముఖ్యం అన్నారు. బిసి రిజర్వేషన్స్ లపై హైకోర్ట్ స్టే బీసీలకు చీకటి రోజని, ఇది బిసిల నోటికాడి బుక్క ఎత్తగొట్టడమే అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే రన్నికలకు వెళ్ళాలన్నారు. అవసరమైతే ఢిల్లీలో పోరాటాలకు సిద్ధమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బంద్ కు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జనసేన జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు తెలిపారు ఈ బిసి బంద్ కార్యక్రమం లో, బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్,జనసేన పార్టీ ల నాయకులు పాల్గొన్నారు

# బీసీ బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి - సమ్మిగౌడ్ చిలువేరు




కేసముద్రం మున్సిపాలిటీ (లోకల్ గైడ్ తెలంగాణ): బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. ఈరోజు రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బీసీ బిడ్డలు 60% పైబడి ఉండి కూడా గత కొన్ని దశా బ్దాలుగా సామాజికంగా రాజకీయంగా,ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న %దీజ% వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు..పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు మనకు శాశ్వతంకాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42% రిజర్వేషన్ న్యాయపరమైన, రాజ్యాంగం లో పొందుపరిచబడిన విషయమని అన్నారు..10% కోటా రిజర్వేషన్ తోనే 50% రిజర్వేషన్ ఎత్తివేత అయ్యిందని,ఆ రోజుతోనే 110% రిజర్వేషన్ లో మన భారత రాజ్యాంగ వ్యవస్థ,మనము ఉన్నామని ఇది లు గుర్తించాలని అన్నారు..78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60% పైబడి ఉన్న %దీజ% బిడ్డలు ఇంకా అరువులు జాసి అడుక్కునే పరిస్థితి రావడం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కూడా మచ్చ అని అన్నారు..రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మా, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, నాయకులు జి నరేష్, మరియు వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..

# జోనల్ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు కు ఎంపికైన తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థులు.



నిర్మల్ : లోకల్ గైడ్ :ఎస్.జి ఎఫ్ అండర్-14 బాలుర బాస్కెట్బాల్ జిల్లా స్థాయి పోటీలు పీచర పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో తిమ్మాపూర్ హైస్కూల్ విద్యార్థులు లోకేష్,తరుణ్ లు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత,పిఈటి మారుతి లు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాలలు ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ స్థాయి ఎస్.జి ఎఫ్ అండర్-14 బాలుర బాస్కెట్బాల్ పోటీలో జరగనున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలియజేశారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ ఆదేశాలతో మండల కమిటీ సమావేశం

రోడ్ల అధ్వాన్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి చేర లేదా... ?

ఇకనైనా స్పందించి ప్రభుత్వం మరమ్మతులు చేయాలి



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు అధ్వాన్న పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి చేరాలని చర్ల కేంద్రంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా,, సీహెచ్ విజయ మోహనరావు ఆదేశాలతో కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి నేషనల్ ఎస్ టీ రైట్స్ చీఫ్ దిలీప్ కుమారుడు అధ్యక్షతన నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు పడుతున్న అగచాట్లు,ఏజెన్సీ ప్రాంతములో బ్రతుకుతున్న గిరిజనులు, దళితులు, ఆయా సామాజిక వర్గం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రయాణములు అగచాట్లు అంతా ఇంత కాదన్నారు.రోడ్లు పెద్ద పెద్ద గుంతలు కలిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసారు.వైద్యం కోసం, ఉద్యోగం, ఇంటర్వ్యూ, పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్లలేక సతమతమౌతున్న ప్రజల కష్టములు అంతా ఇంత కాదని, దీనికి తోడు వరదలు, గోదావరి ముంపు వలన తీవ్రమైన కష్టములు, ప్రతి రోజు ఇసుక లారీలు సుమారు 400 నుండి 500 అధిక లోడ్ తో నడవటం వలన రోడ్లు తీవ్రముగా దెబ్బతిని, ప్రజలు పడుతున్న కష్టములు భగవంతునికి ముడుతున్నాయని అన్నారు.ప్రభుత్వం, రోడ్లు రవాణా మంత్రిత్వ శాఖలు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గోదావరి ముంపునకు, వర్షానికి తూరుబాక బ్రిడ్జి వద్ద రిపేర్ వలన వాహనాలు సైడ్ రోడ్ కు దిగి వెళ్తుంటే కూరుకు పోవుట వలన ములకపాడు నుండి ప్రయాణించి భద్రాచలం వెళ్ళటానికి సుమారు 3, 4 గంటల సమయం పడుతుంది. ప్రజలు పడుతున్న కష్టములు ప్రభుత్వం గ్రహించి తగిన మరమ్మతులు చేయవలసినదిగా ఇంటర్నేషనల్ హ్యూమెన్ రైట్స్ కోరుతుందన్నారు. చీఫ్ అడ్వైసర్, వైస్ ప్రసిడెంట్ యేసుజీవం, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ పెద్దపుడి కనకరాజు, జి చిరంజీవి, ప్రసిడెంట్ కొొ్ర బాబురావు, సెక్రెటరీ తన్నీరు, కృష్ణ, జాయింట్ సెక్రెటరీ తెల్లం శ్రీనివాసు, ట్రేసీర్ మేకల, శ్రీనివాసు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

## తొమ్మిదిరేకుల గ్రామానికీ హై మ్యాక్స్ లైట్స్ అందజేసిన డీకే అరుణ

పాలమూరు పార్లమెంటు సభ్యురాలు

డీకే అరుణ కు ప్రత్యేక ధన్యవాదములు

మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి



లోకల్ గైడ్ కేశంపేట:కొన్ని రోజుల క్రితం తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కల్వకోలు తిరుపతి డీకే అరుణ ను కలిసి తమ గ్రామ అభివృధి లో. బాగంగా గ్రామానికి హై మ్యాక్స్ లైట్స్ మరియు సీసీ రోడ్లు మంజూరు చేయలని పాలమూరు ఎంపీ కలిసి వినతి పాత్రం అందించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎంపీ గ్రామానికి 2.50 లక్షల విలువైన హై మ్యాక్స్ లైట్స్ ను గ్రామానికి ఎంపీ నిధుల ద్వారా పంపిణి చేశారు. గ్రామ అభివృధి కి ఇంక కూడా నిధులు కేటాయిస్తానని తెలిపారు. తొమ్మిదిరేకుల గ్రామ ప్రజలు ఎంపీ అరుణకు ప్రత్యేక మైన ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శివ కుమార్ బూత్ అధ్యక్షులు యాదగిరి, సురేష్ చారి, సకలి నారాయణ,వెంకటయ్య, శేఖర్,శ్రీను, సుమన్ రెడ్డి, జంగయ్య గౌడ్, వెంకటయ్య, యాదగిరి,రాజు,నగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొనరు.

## ప్రతి ఒక ఉద్యోగి ఐ ఎఫ్ ఎం ఎస్ పోర్టల్ లో తన ఆధార్ కార్డు,మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలి



నిర్మల్ : లోకల్ గైడ్ : రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఐ ఎఫ్ ఎం ఎస్ పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ ను అదేవిధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలని జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ ఒక ప్రకటనలో తెలి పారు .ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలి .ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డి డి వో లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు పోర్టల్ లో ఓపెన్ కాదు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావు . అదేవిధంగా పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత వాటి పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓ లు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని ఆమె కోరారు.

## చివరి రోజు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ప్రారంభించిన

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా జరుగుతున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ చివరి రోజు పోటీలను శనివారం ఉదయం పఠాన్ చేరు ఎంలు గూడెం మహిపాల్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి అల్పాహారం చేశారు. క్రీడలలో చివరి రోజున శనివారం అండర్ 14 బాలురు, బాలికలు కబడ్డీ విభాగం, అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో సెమీఫైనల్స్, ఫైనల్స్ జరుగుతున్నాయి. మూడు రోజులపాటు జరగనున్న పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లు జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు. శనివారం సాయంత్రం ముగింపు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం ఐటీడీఏ బెస్ట్ అవార్డుకు ఎంపిక ప్రధానం చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము






భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం ఐటీడీఏ మరో బెస్ట్ అవార్డుకు ఎంపికైంది. భారత రాష్ట్రపతి అవార్డును ప్రధానం చేయడం జరిగిందని, ఐటీడీఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలను విజన్ 2030 నాటికి అభివృద్ధిలోకి తీసుకురావడానికి ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్, ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధికి అధికారులు చూపిన ప్రతిభకు న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో అక్టోబర్ 17 న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి బెస్ట్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని మారుమూల 19 మండలాలలోని 130 గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఇందులో ముఖ్యంగా 5 శాఖలు (గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన విద్యాశాఖ, వైద్యశాఖ, రూరల్ డెవలప్మెంట్, అంగనవాడి) శాఖలను సమన్వయం చేస్తూ ప్రతి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలు చేయడానికి, 5 శాఖల అధికారులకు స్టేట్ లెవెల్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారి ద్వారా జిల్లా మాస్టర్ శిక్షకులకు శిక్షణ అందించడం జరిగిందని, వీరి ద్వారా మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు శిక్షణ అందించి విజన్ 2030 నాటికి 130 గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి అన్ని శాఖలను సమన్వయం చేయడం జరిగిందని పీవో తెలిపారు. గ్రామంలో సాతి సహాయోగులను నియమించి వారి ద్వారా గ్రామంలో పర్యటించి, గ్రామంలోని సమస్యలు తెలుసుకుని, ప్రతి గ్రామములో నెలకొన్న సమస్యలు వారికి కావలసిన మౌలిక వసతులు 65 అంశాలలో 1,341 కోట్లు ప్రతిపాదనలను తయారుచేసి పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. 130 గిరిజన గ్రామాలలో ఆదిసేవా కేంద్రాలు ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించడానికి ఐటీడీఏ తరఫున సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఇతర ప్రత్యేక అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి, అలాగే ఎంపీడీవోలు, గ్రామ సెక్రటరీలు మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో గిరిజన సంక్షేమ సాధికారత, సమ్మేళిత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ప్రదర్శించబడిన అంకితభావం, నిబద్ధత, ఎంతో ప్రశంసనీయమని, ఆది ఖర్మయోగి అభియాన్ పథకం అమలు కోసం అత్యుత్తమ పనితీరు, ఆదర్శప్రాయమైన సహకారాన్ని ఉత్తమంగా ప్రదర్శించినందున భద్రాచలం ఐటీడీఏను గుర్తించి అత్యుత్తమ పనితీరు అవార్డును ప్రకటించడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు చాలా బాధ్యతతో విధులు నిర్వహించి ప్రతిపాదనలు తయారుచేసి సకాలంలో పంపినందుకు మన జిల్లాకు, ఐటీడీఏకు ఈ అవార్డు రావడం గర్వకారణమని, ఈ సందర్భంగా ఆది ఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఎంతో బాధ్యతతో ప్రతిభ చూపిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు పీవో ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బీసీల బంద్, ధర్నాకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు





మిడ్జిల్ అక్టోబర్ 18(లోకల్ గైడ్):బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్వహించిన బంద్, ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాండు యాదవ్ రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశాన్ని దాదాపు 55 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకుందనివిమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ వర్గాలకు మంత్రి, కార్పొరేషన్ చైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి చైర్మన్, రాజ్యసభ సభ్యుల పదవులు కల్పించారని గుర్తు చేశారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో సభ నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఇంటింటి సర్వే నిర్వహించి, డెడికేషన్ కమిషన్ రిపోర్ట్‌ను ప్రజలకు వెల్లడించకపోవడం, శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టకపోవడం కాంగ్రెస్ అసలు వైఖరిని చూపుతుందని వ్యాఖ్యానించారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు అమలైన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని, అవసరమైతే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇవేవీ చేయకుండా కేంద్రంపై నెపం వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. త్వరలోనే బీసీ హక్కుల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మామిడి మాడ భాస్కర్, గంజి కృష్ణ, కదయ్య, అంబచారి, గంజి శేఖర్, మతిన్, ఆచారి, జగన్ గౌడ్, భాస్కర్ చారి, రాఘవేందర్, శ్రీనివాసులు, సుకుమార్, వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు చంద్రశేఖర్, గోపాల్ ముదిరాజ్, దానయ్య, బిర్లా నాగయ్య, అంజయ్య యాదవ్, మంగళి నర్సింహా, రాఘవేందర్ గౌడ్, బండారు ప్రశాంత్, కోట్ల శేఖర్, కోట్ల భాస్కర్, బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్, దళిత నాయకులు బాలయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ, శాలివాహన సంఘం అధ్యక్షుడు ఎల్మశెట్టి శ్రీనివాసులు, మామిడిమాడ శంకర్, కృష్ణ గౌడ్, శ్రీధర్ చారి, అల్లాజీ, శ్రీశైలం, జగదీష్ ముదిరాజ్, వరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నార.

## రాష్ట్ర జనాభాలో సగం మంది ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం



లోకల్ గైడ్ కేశంపేట: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రావుల పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో బీసీ ప్రజల ఆకాంక్ష మేరకు నిర్వహిస్తున్న బంద్ లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బిసి రిజర్వేషన్లుకు మద్దతుగా నినాదాలు చేస్తూ వ్యాపార సంస్థలు మూసివేసే విధంగా పర్యటించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు కోడూరు రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ళ భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్ , నాయకులు అల్వాల ప్రకాష్ గౌడ్, రావుల యాదయ్య, ఏదిర శ్రీశైలం, రాత్లావత్ సచిన్, అబ్బి రాకేష్, మంగళి శంకరయ్య, మంద రాజు, రామచందర్, శివ, దండు శ్రీకాంత్, చరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రావుల పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో బీసీ ప్రజల ఆకాంక్ష మేరకు నిర్వహిస్తున్న బంద్ లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బిసి రిజర్వేషన్లుకు మద్దతుగా నినాదాలు చేస్తూ వ్యాపార సంస్థలు మూసివేసే విధంగా పర్యటించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు కోడూరు రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ళ భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్ , నాయకులు అల్వాల ప్రకాష్ గౌడ్, రావుల యాదయ్య, ఏదిర శ్రీశైలం, రాత్లావత్ సచిన్, అబ్బి రాకేష్, మంగళి శంకరయ్య, మంద రాజు, రామచందర్, శివ, దండు శ్రీకాంత్, చరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు

– బీసీ బిడ్డ ను రాష్ట్ర అధ్యక్షుని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

– బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం

– బీసీ బిల్లులు ఆమోదింపజేసి, బీజేపీ నేతలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలి

– వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ (లోకల్ గైడ్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్ ఆమోదించి గవర్నర్‌కి పంపినా,అది ఇంకా ఆమోదించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుపడుతున్న సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం రోజున వర్ధన్నపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీసీలకు మద్దతుగా షాపులను బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం బీసీ నాయకులతో, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులతో మానవహారం చేపట్టి రోడ్డు పై బైఠాయించి మేమెంతో మాకు అంతా అంటూ నినాదాలు చేస్తూ బీసీలకు మద్దతు గా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. రాజకీయాలు ఎన్నికల వరకే రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు. బీసీ బంద్ తో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన జరగాలనే అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించడం జరిగింది. ఆ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టింది. స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలు చేసింది. ఇది బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. బీసీ బిడ్డను రాష్ట్ర అధ్యక్షుని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలిపారు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించాము అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు యూత్, మహిళ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల, బీసీ సంఘం,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42-శాతం రిజర్వేషన్ మద్దతుగా బంద్‌లో

-పాల్గొన్న.మారబోయిన రవి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గుల్మొహర్ పార్క్ సిగ్నల్, మసీద్‌బండ్ సర్కిల్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మద్దతుగా నిర్వహించిన బంద్‌లో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి యాదవ్ గారు మాట్లాడుతూ..బీసీ బిడ్డలకు న్యాయమైన రిజర్వేషన్ లభించాలి. కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ నాటకాలు ఆపి బీసీల హక్కులపై నిజమైన చర్యలు తీసుకోవాలి. బీసీల న్యాయ పోరాటంలో బీఆర్ఎస్ ఎల్లప్పుడూ వారితో ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ బంద్ ద్వారా బీసీ సమాజానికి న్యాయ హక్కుల కోసం ప్రజా మద్దతు వ్యక్తమైందని, స్థానిక నేతల ఐక్యత మరింత బలపడిందని స్పష్టం అయింది. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, వెంకటరెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, అనిల్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శంకర్, రాంబాబు, శ్రీశైలం యాదవ్, జంగయ్య, కె.రాజు చారి, రమేష్, అనిల్ యాదవ్, సతీష్ గౌడ్, మున్నా, శివాజీ, వెంకట్, కృష్ణ, అల్లం, నర్సింహా, బాలరాజ్, రజాక్, రామదేవి, స్వరూప, పద్మ, దివ్య, నాగమణి, మాలతి, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
ఆదివారం -19- అక్టోబర్,- 2025

## బైర్కాన్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మహేశ్వరం డిపో మేనేజర్ కు వినతి

మాజీ సర్పంచ్ సాయిని రాఘవేందర్రావు. నర్సింహా పంతులు



లోకల్ గైడ్ కేశంపేట :మహేశ్వరం బస్ డిపో మేనేజర్ ను కలిసి బస్సు సౌకర్యంకల్పించాలని బైరా?న్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు, నరసింహా శర్మ పంతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయం 6 గంటల 50 నిమిషాలకు, మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాలకు అఫ్జల్ గంజ్ నుండి బైర్కాన్ పల్లి మీదుగా నిడదవెల్లి గ్రామానికి బస్సు నడుస్తుందని అన్నారు. ఉదయం 9 గంటల సమయంలో అఫ్జల్ గంజ్ నుండి వయా నాగారం, కోళ్ల పడకల్ నుండి బైర్కాన్ పల్లి మీదుగా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డి యం ను కోరారు.

## సేవా తరుణి సేవలు అభినందనీయం జి ఎల్ టి కోఆర్డినేటర్ వేలూరి శారద

చిల్లంచెర్ల హెచ్ ఎమ్ మంద జయ



తొర్రూర్ (లోకల్ గైడ్)లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి సేవలు అభినందనీయమని జిల్లా జిఎల్ టి కోఆర్డినేటర్ శారద మేడం మరియు జడ్పీహెచ్ఎస్ చిల్లంచర్ల ప్రధానోపాధ్యాయురాలు మంద జయ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుని ఆధ్వర్యంలో ఈరోజు చిల్లంచర్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా సేవాతరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిఎల్టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరి శారద, జిల్లా క్యాబినెట్ సభ్యులు సిడబ్ల్యుసి చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంద జయ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ అనార్థులకు అవసరార్థులకు చేయడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా అవసరాలు ఎక్కడున్నాయో వారి అవసరాలను తీరుస్తూ సేవా తరుణి చేసే కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడానికి సేవా తరుణి వారు పదవ తరగతి పిల్లలందరికీ కూడా పుస్తకాలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయం అని ఇలాంటి కార్యక్రమాలు రాబోయే కాలంలో మరిన్ని చేయాలని కోరారు. ఈ సందర్భంగా సేవాతరుణి అధ్యక్షురాలు తుమ్మూరి శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ సేవే పరమావధిగా సేవాతరుని ముందుకు వెళుతుందని పేదరికంతో చదివే పిల్లలకు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ సేవా తరుణి ముందుంటుందని చిల్లంచెర్ల పాఠశాలలో పిల్లలకు సేవ చేసే అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శ్రీదేవి రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయుల నుండి చంద రవీంద్ర కుమార్, రాయి పెల్లి యాకయ్య మాట్లాడుతూ తొర్రూరు నుండి మారుమూల ప్రాంతమైన చిల్లంచెర్ల పాఠశాలకు విచ్చేసి 10 వ తరగతి పిల్లలకు స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష సామాగ్రి అందజేసినందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్తుర్ సేవాతరుణి అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి కి అదేవిధంగా పిల్లలకు మానసిక ఆరోగ్యం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించిన శారద మేడం కి ,బాలల హక్కుల గురించి తెలియజేసిన నాగవాణి మేడం కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణకు పాఠశాలలో మొక్కలు కూడా నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత శ్రీనివాస్ భాస్కర్, సామ్సన్ సుధాకర్ శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యునిగా దూలం శ్రీనివాస్.



తొర్రూర్ (లోకల్ గైడ్) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దూలం శ్రీనివాస్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) యూనియన్ లో మహబూబాబాద్ జిల్లాలో అత్యంత కీలకనేతగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ దూలం శ్రీనివాస్ అనేక దశాబ్దాలుగా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించారు. అనేక విజయాలను వారి నాయకత్వంలో జర్నలిస్ట్ లు సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను జర్నలిస్ట్ ఉద్యమాలలో తనదైన పాత్ర పోషించడం ద్వారా రాష్ట్రస్థాయిలో జర్నలిస్ట్ సంఘనేతలకు అత్యంత సన్నిహితులుగా దూలం శ్రీనివాస్ కు మంచిపేరు, ప్రఖ్యాతులు ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జర్నలిస్ట్ గా, జర్నలిస్ట్ సంఘ నాయకునికి బాధ్యతలు నిర్వహిస్తున్న దూలం శ్రీనివాస్ పనితీరుకు, యూనియన్ కార్యకలాపాల నిర్వాహణ పట్ల ఆయన చూపే అంకిత భావానికి గుర్తింపుగా గతంలోనూ శ్రీనివాస్ యూనియన్ లో అనేక పదవులను నిర్వహించారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న

-ఘూరానా నేరస్తుడు పట్టుకున్న చందానగర్ పోలీసుల



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళాలు పగులగొట్టి ఇండ్లలో దొంగతనాలు, మోటార్ సైకిళ్లను ఎత్తుకెళ్లే నేరస్తుడిని చందానగర్ పోలీసులు పట్టుకున్నారు. జిన్నారం గ్రామం, మరికల్ మండలం, నారాయణపేట జిల్లాకు చెందిన ముద్దంగి భీమేష్ అనే వ్యక్తి వరుస దొంగతనాలు చేస్తూ సైబరాబాద్ పరిధిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈనేపథ్యంలో సమాచారం ఆధారంగా చందానగర్ పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి 2025 అక్టోబర్ 18 నిందితుడిని పట్టుకున్నారు.విచారణలో నిందితుడు ఈ క్రింది దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం రెండు బైక్ దొంగతనాలు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రోజు రెండు ఇంటి దొంగతనాలు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం. హయాత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో: ఒక బైక్ దొంగతనం మొత్తం 8 కేసులులో ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకున్నాడు.పోలీసులు నిందితుడి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్లు, 8గ్రాములు బంగారు ఆభరణాలు, 200 గ్రాముల వెండి ఆభరణాలుస్వాధీనపరచుకున్నారు. నిందితుడు ఇంతకుముందు 42కిపైగా కేసులలో జైలుశిక్ష అనుభవించిన ఘూరానా నేరస్తుడు అని విచారణలో బయటపడింది. నిందితుడిని రిమాండుకు తరలించారు. ఈ కేసు విజయవంతంగా ఛేదించిన చందానగర్ డిఐ ఎన్. భాస్కర్, క్రైమ్ సిబ్బందిని మాదాపూర్ డీసీపీ, మియాపూర్ ఏసీపీలు అభినందించారు.

## రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేయడం దారుణం



లోకల్ గైడ్ పెద్దవంగర మండల ప్రతినిధి:మహబూబాబాద్ జిల్లా పెద్దంగూర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద వంగర మండలంలో బీసీ బంద్ విజయవంతంగా నిర్వహించారు ఎక్స్ ఎం పి టి సి రామ్మూర్తి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టారని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్స్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొండల శోభన్ రాసాల అశోక్ రాసాల వెంకన్న నాల్లి రాములు బొమ్మెర మల్లయ్య ఓరుగంటి శీను పిండి కృష్ణమూర్తి రాసాల ప్రభాకర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేవరకు ఉద్యమిస్తాం సిపిఎం

**తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలి**

**సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు**

**తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి వారికి రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణంనీ ఆర్టీసీ బస్టాండు అంబేద్కర్ చౌరస్తాలో కేశంపేట్ రోడ్ బైపాస్ రోడ్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.**



లోకల్ గైడ్ షాద్ నగర్: సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు ఆధ్వర్యంలో .....తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని గత ఎన్నికల సందర్భంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలో భాగంగా రాష్ట్ర శాసనసభలో బిల్లు పెట్టి దానిని గవర్నర్ రాష్ట్రపతికి పంపించిన ఆ బిల్లు ఆమోదం తెలపకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం నాన్పడం వల్ల బిల్లు అమలు కాలేదని ఆయన అన్నారు తమిళనాడు తరహాలో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చి ఇవ్వడం జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో దోబూచులాడుతున్న బిజెపి వైఖరి వల్ల అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో దొంగ నాటకాలు ఆడుతూ బీసీలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే ఆమోదింప ఆమోదింప చేయాలని కానీ ఆ ప్రయత్నం చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో మొసలి కన్నీరు కారుస్తూ మేము కూడా బీసీలకు మద్దతిస్తున్నామని మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఒకవైపు బీసీలు రాజకీయంగా ఎదగనీయకుండా బిజెపి అనిచివేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో స్టే ఇవ్వడం వల్ల ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి బీసీల రాజకీయ ముసుగులో బీసీలను మోసం చేయడానికి కేంద్ర ప్రభుత్వ పదవులు పొందుతూ బిజెపి వైఖరిని ఎండగట్టకుండా బీసీలకు మేము నిజమైన వారసులమని చెప్పుకుంటున్న నాయకులు తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు సుప్రీంకోర్టులో 42 శాతం రిజర్వేషన్లు అమలు సాధ్యం కాదని పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని చెప్పడం బిజెపి యొక్క నైజం బయటపడిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి బిల్లు ఆమోదం తెలపడంలో ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా ఇతర పార్టీలపై తోసేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి వద్ద పెండింగ్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే 9వ షెడ్యూల్లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిజన సంఘం నాయకులు సిఐటియు నాయకులు ఆవాజ్ సంగం నాయకులు శ్రీను నాయక్ ఈశ్వర్ శ్రీకాంత్ మహమ్మద్ బాబు రాములు గోపాల్ నాయక్ పాండు మైలారం జంగయ్య మహేష్ నర్సింలు శ్యామ్ రవి రాములు శంకర్ కృష్ణయ్య నాగేష్ నాయక్ అనిల్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

42% బీసీ లకు రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుంది..

బంద్ ఫర్ జస్టిస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని,మేయర్ సుధారాణి..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బీసీ లను తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు బీజేపీ ప్రభుత్వం ఉపయోగిస్తుంది,బీసీ జే ఏ సి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్(తెలంగాణ బంద్)లో భాగంగా శనివారం రోజు కాకతీయ యూనివర్సిటీ వద్ద గల జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలిపారు.




హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి..అనంతరం పార్టీ నేతలతో కలిసి ర్యాలీగా కాకతీయ యూనివర్సిటీ చౌరస్తా నుంచి ములుగు రోడ్డు చౌరస్తా వరకు ర్యాలీ సాగించారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ..42% బీసీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న మా నిర్ణయం సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి అద్దంపట్టే నిర్ణయం. ఇది మాటలతో కాదు, మన కృషితో, సంకల్పంతో సుస్పష్టంగా చూపిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సాహసోపేత నిర్ణయానికి పార్లమెంట్ లో మద్దతు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ బాధ్యత. కానీ వారు మౌనం తప్ప మరోది చూపలేదు. ఇది బీసీ వర్గాల పట్ల వారికున్న వ్యూహాత్మక నిర్లక్ష్యం.ఇప్పుడు ఇది కేవలం బీసీ ల సమస్య కాదు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్న ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకే నేడు నేను బీసీ జే ఏ సి పిలుపు మేరకు, ఈ తెలంగాణ బంద్ లో పాల్గొంటూ సంఘీభావం ప్రకటిస్తున్నాను.సామాజిక న్యాయం కోసం, పేదలకు సమానావకాశాలు కల్పించేందుకు పోరాటం కొనసాగుతుంది. మన ఆందోళన శాంతియుతంగానూ, గళమెత్తేలా, దేశం దృష్టి వెళ్ళేలా ఉండాలి.కాంగ్రెస్ పార్టీ మాటిచ్చినది, మాట నిలబెట్టుకుంటుంది. బీసీ లకు న్యాయం జరిగే దాకా ఈ పోరాటం ఆగదు.ఇప్పటి వరకు దేశంలో ఎవరి చేతిలో ఎంత అధికారముందో, ఎంత భాగస్వామ్యముందో అనే విషయాన్ని తేల్చడానికి కుల గణన అత్యంత అవసరం. అదే దిశగా మన నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టమైన విజన్ తో ముందుకొచ్చారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లాంటి అన్ని వర్గాల వాస్తవ స్థితిని బయటకు తేనిదే నిజమైన సామాజిక న్యాయానికి దారితీస్తుంది. అందుకే రాహుల్ గాంధీ జన గణనా కాదు %-% కుల గణనా కావాలి' అని గళమెత్తారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రం నుంచి అఖిలపక్ష పార్టీలు బిజెపి నాయకత్వంలో ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. మేము అడిగితే కేంద్ర పెద్దలు సమయం ఇవ్వడం లేదు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,పోతుల శ్రీమాన్,విజయశ్రీ రాజాలి, ఆర్ టి ఏ సభ్యులు పల్లకొండ సతీష్,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా,కలెక్టర్ తో భేటీ సమాచార హక్కు చట్టం కమిషనర్..



ఖమ్మం జిల్లా, లోకల్ గైడ్ :- ది:18/10/2025 న ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస రావు కలిశారు.సమాచార హక్కు చట్టం అమలు, సమాచార హక్కు చట్టం నిబంధనలు 4(1)(బి), 6(1) లపై పౌర సమాచార అధికారులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ,జిల్లాలో పెండింగ్ ఉన్న ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం మార్గం తదితర అంశాల పై కమీషనర్,కలెక్టర్ తో చర్చించారు....

## మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్యులు అరుదైన హృదయ శస్త్రచికిత్స విజయవంతం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వరంగల్ మెడికోవర్ హాస్పిటల్స్, వైద్య బృందం మరోసారి వైద్య రంగంలో విశేష విజయాన్ని సాధించింది అన్నారు. పర్వతగిరి మండల ప్రాంతానికి చెందిన 54 ఏళ్ల మహిళ ప్రాణాలను రక్షిస్తూ అత్యంత క్లిష్టమైన కరోనరీ ఆర్టరీ అన్యూరిజం శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు.రోగికి 2023లో కరోనరీ ఆర్టరీ స్టెంటింగ్ జరిగిందని అన్నారు. అదనంగా, ఆమె రుమటాయిడ్ ఆర్థరైటిస్ (సంధివాతం) వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల తీవ్రమైన ఛాతినొప్పి రావడంతో డా. సంతోష్ మొదాని, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, కరోనరీ యాంజియోగ్రఫీ నిర్వహించారు. ఈ పరీక్షలో స్టెంట్ ఉన్న ప్రాంతంలో ఆర్టరీ గోడ బలహీనపడి పొంగిపోవడం ం అంటే కరోనరీ ఆర్టరీ అన్యూరిజం అనే అరుదైన పరిస్థితి గుర్తించారు.ఇది స్టెంటింగ్ తర్వాత చాలా అరుదుగా కనిపించే పరిస్థితి దాదాపు వెయ్యిలో ఒక కేసు మాత్రమే ఇలా జరుగుతుందని డా. సంతోష్ మొదాని తెలిపారు."రోగికి ఉన్న రుమటాయిడ్ వ్యాధి కారణంగా రక్తనాళాలు బలహీనపడి పరిస్థితి మరింత క్లిష్టమైందని ఆయన చెప్పారు.రోగి ప్రాణాలను కాపాడటానికి తక్షణ శస్త్రచికిత్స అవసరమై, డా. రవికిరణ్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్, నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతంగా చేశామన్నారు. అన్యూరిజం భాగాన్ని తొలగించి, రోగి స్వంత రక్తనాళాలతో కరోనరీ బైపాస్ గ్రాఫ్టింగ్ చేశారు.ఈ శస్త్రచికిత్సకు అత్యంత సాంకేతిక నైపుణ్యం అవసరం. ఇది వరంగల్ జిల్లాలో మొదటిసారి విజయవంతంగా జరిగిన కేసుగా నిలిచింది అన్నారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకుని సాధారణ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో డా. వసు ప్రకాశ్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ తో పాటు సెంటర్ హెడ్ నమ్రత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ నారాయణ స్కూల్స్ , ఖమ్మం జోన్




ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : నారాయణ స్కూల్స్ ఖమ్మం జోన్ ఆధ్వర్యంలో చాంప్స్ మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ను 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఘనంగా నిర్వహించబడింది . ఈ పోటీలో ఖమ్మం , సత్తుపల్లి , పాల్వంచ బ్రాంచుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వాగ్ధాటి, ఆత్మవిశ్వాసం మరియు ప్రసంగ నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు . ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి పొంగూరి రమాదేవి , జీఎం శ్రీ గోపాల్ రెడ్డి , ఏజీఎమ్ శ్రీ రామ్కీ , చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు . ఆర్ఐ శ్రీ క్రాంతి కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు . పోటీని న్యాయనిర్ణేతలుగా నాలుగు ప్రతిష్టాత్మక జ్యూరీలు తీర్మానించారు . కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రవీణ్ , వినోధ , నీలిమ కోఆర్డినేటర్ల కృషి ప్రశంసనీయం . ప్రిన్సిపాల్స్ అమల , రేఖ , రామ్ మూర్తి , నరసింహరావు లతో పాటు వైస్ ప్రిన్సిపాల్స్ మరియు అకడెమిక్ డీన్స్ విద్యార్థులను ప్రోత్సహించారు . అందరూ కలిసి విజేతలకు అభినందనలు తెలియజేశారు . నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల్లో కేవలం పాఠ్య జ్ఞానం మాత్రమే కాకుండా వేదికపై ధైర్యంగా మాట్లాడే సామర్థ్యం , వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలు , సమన్వయ నైపుణ్యాలు కూడా పెంపొందించడంలో ఎల్లప్పుడూ ముందుంటాయి . మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ విద్యార్థుల ఆత్మవిశ్వాసం , స్టేజ్ ఫియర్ తొలగించడం , మరియు సమూహ సమన్వయంకు గొప్ప వేదికగా నిలిచింది . ప్రతి పాల్గొన్న విద్యార్థి తన ప్రతిభతో పాటు లీడర్షిప్ స్పిరిట్ ప్రదర్శించాడు

## బాడీబిల్డింగ్ పోటీల్లో సింగరేణి కార్మికులకు పథకాలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈనెల1 4నుండి16వరకు జరిగిన కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పతకాలు సాధించారు.75కిలోల విభాగంలో జనగామ మొగిలి రజత పతకం సాధించగా,పెసరి అర్జున్ 70కిలోల విభాగంలో కంచు పతకం సాధించారు.

పతకాలు సాధించిన సింగరేణి క్రీడాకారులను బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు,పలువురు సీనియర్ క్రీడాకారులు, పట్టణ ప్రజలు అభినందించారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



## స్కూల్ పిల్లల బస్ డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు తీసుకొని బాధ్యతతో వాహనం నడపాలి.

డీఎస్పీ కె శివరాం రెడ్డి

నల్గొండ సబ్ డివిజన్ లోని ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లతో అవగాహన సదస్సు.





నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం, నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి నల్గొండ సబ్ డివిజన్ లోని అన్ని ప్రైవేట్ స్కూల్ బస్సుల డ్రైవర్లతో అవగాహన సదస్సు ను హెడ్ క్వార్టర్ లోని టి టి సి సందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ డిస్పి కె శివరాం రెడ్డి మాట్లాడుతూ ,ఇటీవల ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు గుర్తు చేస్తూ, ఈ ప్రమాదాలలో ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు మనందరినీ కలిచి వేశాయి అని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భద్రత కు సంబంధించి స్కూలు యాజమాన్యం డ్రైవర్ ఎంపికలో సరైన రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సీనియార్టీ ఉన్న డ్రైవర్లను నియమించాలని, డ్రైవర్ తో పాటు బస్సులో ఒకరు కేర్ టేకర్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా బస్ కు దాష్ బోర్డు కెమెరా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఏదేని ప్రమాదం జరిగితే ఎవిడెన్స్ గా పనికి వస్తుందని సూచించారు. పిల్లలు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని,సమయ పాలన పాటించాలని, డ్రైవర్ నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. బస్సులకు అన్ని డాక్యుమెంట్లు విధిగా ఉండాలని, నియమాలను ఎవరు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణ భద్రత మనందరి బాధ్యత అని అందరికీ గుర్తు చేశారు. తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపరాదని, నడిపితే వారిని పట్టుబడి చేసి జైలుకు పంపడం ఖాయమని హెచ్చరించారు.సెల్ఫోన్ మాట్లాడుతూ, పరధ్యానం తో వాహనం నడిపితే తప్పనిసరిగా ప్రమాదాలు అవుతాయని, జరిగే అనర్థాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం అనంతరం డ్రైవర్ లతో కలిసి రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాఘవరావు , టూ టౌన్ ఎస్సై సైదులు, జయకర్ నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు , ప్రైవేట్ పాఠశాలల యజమానులు, డ్రైవర్లు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

## కాసిరెడ్డి గూడలో ఘనంగా పోషణ మాసం నిర్వహణ

అన్నప్రసన్న మరియు సీమంతం కార్యక్రమాలు

పోషకాహారం గురించి మహిళలకు అవగాహన



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ లో పోషణ్ మాసం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు . పోషకాహార ప్రాముఖ్యత, దాని ఆరోగ్యంపై ప్రభావం, పోషకాహార లోపాన్ని గుర్తించే లక్షణాలు, మరియు సమతుల్య, పోషక విలువలతో కూడిన ఆహారం ఎలా ఉండాలి అనే విషయాలపై చర్చించడం జరిగింది. అనంతరం గర్భిణీ స్త్రీలకు (సీమంతం) మరియు 6 నెలల చిన్నపిల్లలకు అన్నప్రాసన,సీమంతం కార్యక్రమం నిర్వహించారు.గర్భిణులు, చిన్నపిల్లలు, కిశోర బాలికలకు పోషకాహార అవగాహన కల్పించారు.అనంతరం వారు చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషకాహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు.పోషకాహారంపై ప్రతి ఒక్కరి పూర్తి అవగాహన అవసరం ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణులు మరియు సీమంతం చిన్నపిల్లలకు అన్న ప్రసన్న మరి అక్షర వ్యాసం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం,శివకుమార్, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ లావణ్య, తులసి, ప్రగతి, శృతి ఏఎన్ఎం సునీత, అంగన్వాడీ టీచర్స్ రజిత, హేమలత, ఆశ వర్కర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రోడ్లు కావాలి వేసిన తర్వాత పాడు చేయాలి.





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి నియోజకవర్గం బాపు నగర్ లో 20 రోజుల క్రితమే వేసిన రోడ్లో ఇష్టం సారంగా భవనాలు నిర్మిస్తున్న యజమానులు రోడ్డుపై, కంకర ఇసుక వేసి భ్రష్టు పట్టిస్తున్నారని అక్కడున్న స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం సమయంలో పాఠశాలకి కళాశాలకి ఉద్యోగాలకి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వాళ్ళ భాషలో వ్యక్తం చేశారు. బాపునగర్ లో ఉన్న నాయకులు, వార్డ్ మెంబర్లు కొద్దిగా దీన్ని గమనించి ఇంకెక్కడ ఎటువంటి పనులు చేయకుండా ఆపుతారని మనవి చేసుకుంటున్నాము. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు దృష్టి పెట్టి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.

## వేదాంతపురంలో నాసిరకపు ఇందిరమ్మ గృహాలు? స్థానిక ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లినా పని కాలే!

కాంట్రాక్టర్లు స్థానిక రాజకీయ నాయకుల దోపిడితో

సతమతమవుతున్న లబ్ధిదారులు! పట్టించుకోని స్థానిక అధికారులు!



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని వేదాంతపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాలు కాంట్రాక్టర్లు, దళారులు, రాజకీయ నాయకుల బారినపడి నాసిరకంగా తయారవుతున్నాయని ఆరోపణలు అనేకం వినిపిస్తున్నాయి. లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేసి కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. వేదాంతపురం గ్రామానికి చెందిన దాది కాంతమ్మ అనే మహిళ తమ ఇంటిని కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించాడని ఆరోపిస్తూ తానే స్వయంగా నిర్మించిన గోడను తొలగించటం మండలంలో సంచలనం రేపుతుంది. స్థానిక రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లు కలిసి తమను దోచుకుంటున్నారని, నాణ్యతలేని ఇసుకను తెప్పించి, సిమెంటు తక్కువగా కలిపి గోడలు నిర్మిస్తున్నారని, నెత్తి నోరు మొత్తుకున్న వినే పరిస్థితి లేదని దాది కాంతమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఎటువంటి ప్రయోజనం లేకపోగా స్థానిక రాజకీయ నాయకులు బెదిరిస్తున్నారని దాది కాంతమ్మ ఆరోపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు నుండి రామారావు అనే కాంట్రాక్టర్ ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షలతోపాటు అరవై ఐదు వేల రూపాయలు అదనంగా చెల్లించాలని చెప్పినప్పటికీ అంగీకరించామని, నలభై వేల రూపాయలు ముందుగానే చెల్లించామని, అయినప్పటికీ కాంట్రాక్టర్ స్థానిక రాజకీయ నాయకులు మాకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, నాసిరకంగా ఇల్లు నిర్మాణం చేసి సొమ్ములు మిగిలించుకోవాలని చూస్తున్నారని దాది కాంతమ్మ ఆరోపిస్తుంది. గ్రామ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లకు విన్నవించుకున్న మూడు నెలలుగా ఫలితం శూన్యమని దాది కాంతమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఐదు లక్షల అరవై ఐదు వేల రూపాయలతో నాకు పటిష్టమైన ఇల్లు నిర్మాణం చేయించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటుంది. ఈ విషయమై ఇంటి నిర్మాణం చేసే కాంట్రాక్టర్ ను వివరణ కోరగా ఇంటి యజమానురాలు గోడ నిర్మాణం చేసిన తర్వాత వాటర్ క్యూరింగ్ చేయకపోవడం వల్ల అలా జరిగిందని దాటవేసే ప్రయత్నం చేశారు.కొరవడిన గ్రామ కార్యదర్శి పర్యవేక్షణవేదాంతపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనారోగ్య కారణాలవల్ల కొన్ని సంవత్సరాలుగా విధులకు రాలేని పరిస్థితి ఉండటం వల్ల కొంతకాలం వారి కుమార్తె విధులు నిర్వహించటం, ప్రస్తుతం వారి సతీమణి విధులు నిర్వహిస్తుండడంతో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని, యాక్టింగ్ కార్యదర్శి వల్ల తెలిసి తెలియని పరిస్థితులు ఎదురవుతున్నాయని, గ్రామస్థాయి లీడర్లు ఏది చెబితే అదే వినాల్సిన పరిస్థితి దాపురించిందని, సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలంగా మారుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పూర్తి కాలపు గ్రామ కార్యదర్శిని నియమించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది

చట్టబద్ధత లేకుండా బిల్లును తయారు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?

కోర్టు అడ్డుకుంటుందని తెలిసి కూడా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా?

ఇంకా బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకోరు

బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్

షాద్ నగర్ చౌరస్తాలో బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో పాల్గొని బంద్ కు మద్దతు తెలిపిన రవీందర్ యాదవ్, పార్టీ శ్రేణులు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత వై.రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, రాజకీయ పార్టీలు బీసీలను ఓ పావుగా వాడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అధికారంలోకి రావాలనే కుటిల బుద్ధితో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు బీసీలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 50% మించకుండా రిజర్వేషన్లను కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ, తమ ఇష్టానుసారంగా బీసీలను మరో మారు మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, తీరా చట్టబద్ధత లేకుండా తీర్మానాలు చేసి హడావుడిగా రిజర్వేషన్లను ప్రకటిస్తే కోర్టు అడ్డుకోకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగ పరిధిలో ఉంటుందని, ఆ మేరకు నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఇష్టానుసారంగా చట్టాన్ని రూపొందించారని, రిజర్వేషన్లు చెల్లవు అనే విషయం ప్రభుత్వానికి తెలిసి కూడా రిజర్వేషన్లపై నాలుగు ఆ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేసిందని వాపోయారు. నేటికి బీసీల ఎదుగుదలను అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ శక్తులు పనిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా బీసీలు ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా తమ సత్తాను చాటాలని సూచించారు. బీసీల అభ్యున్నతికి కృషి చేసిన ప్రభుత్వం ఏదో మనమే గ్రహించుకోవాలని, రానున్న రోజుల్లో బీసీలను మోసం చేసిన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బిసి బంద్ నిరసన కార్యక్రమంలో కోట్లాదిమంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. బీసీ బంద్ నిరసన కార్యక్రమంతోనైనా బీసీలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, నాయకురాలు రాజ్యలక్ష్మి, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి యాదవ్, నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మన్నె నారాయణ, దేవేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, వీరేశం గుప్తా, లక్ష్మీనారాయణ గౌడ్, సత్యనారాయణ, విఠల్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల శ్రేణులు, బిసి సంఘాలు, వామపక్షాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో.. వినాయకపురం బీసీ బంద్ విజయవంతం



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో బీసీ సంఘాల పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బంద్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ బంద్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, యువత, బీసీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాన రహదారిపై బీసీ సంఘ నాయకులు చేతులు పైకెత్తి నినాదాలతో బంద్ విజయవంతం చేశారు. గ్రామంలోని వ్యాపార సంస్థలు, దుకాణాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా బిర్రం వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ బీసీలకు తగిన గుర్తింపు, హక్కులు, 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోతే న్యాయం జరగదని, బీసీ వర్గాల గౌరవం కోసం ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ప్రసాద్, మురళి, లోకం సంభాశివరావు, మారుతి లక్ష్మణ్ రావు, రొయ్యల సత్యనారాయణ, నల్లపు వెంకటరమణ, విన్నకోటి శ్రీను, సింగలదేవి సుమంత్, రామినేని రమేష్, సురేష్, కక్కిరాల నాగరాజు, చిరంజీవి, సింగలదేవి దుర్గారావు, కె. హనుమంత్ రావు, ఆది ప్రశాంత్, పప్పుల దుర్గారావు, ఇళ్ల శివ తో పాటు గ్రామ ప్రజలు, యువత విస్తృతంగా పాల్గొన్నారు.

## పర్మనెంట్ ఎజిపిగా చొప్పదండి శ్రీనివాస్ నియామకం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేస్తున్న చొప్పదండి శ్రీనివాస్ ను ప్రభుత్వం పర్మనెంట్ గా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమించింది.ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసింది.బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజీపీగా నియమితులైన ఆయనను న్యాయమూర్తి జె ముఖేష్,సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్ ఠాగూర్,ఎల్ రాము,చిప్ప మనోహర్,కె బాలకృష్ణ,బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అంకం శివకుమార్,జనరల్ సెక్రెటరీ చేను రవికుమార్,న్యాయవాదులు సన్మానం చేశారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతు ఎజిపి గా నియమితులైన శ్రీనివాస్ కక్షిదారులకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.న్యాయవాద వృత్తిలో ఏజీపీ బాధ్యత అనేది మరింత గురుతరమైనది అని అన్నారు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎజిపిదే చాలా కీలకమైన బాధ్యత అని అన్నారు.సమర్థవంతంగా ఏజీపీ బాధ్యతలు నిర్వహించాలని అన్నారు.

## 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

టీజీ ఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



లోకల్ గైడ్ :సంగారెడ్డి / సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ బంద్ కు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కావాలనే ఆ చట్టానికి ఆమోదం తెలుపకుండా షెడ్యూల్ లైన్లో చేర్చకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీల అందరికీ అన్యాయానికి పాల్పడదని అన్నారు ఈ చర్యకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా 42 % శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని గవర్నర్ కి ఆర్డినెన్స్ పంపిన గవర్నర్ కూడా రెండు ప్రభుత్వం ఒత్తిడితో ఆమోదించలేదని అన్నారు బీసీల పట్ల ఇంత కక్షపూరితంగా వివరిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మాత్రం బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ మద్దతు ఇవ్వడంలోని వాళ్ళ దండ వైఖరి అర్థం అవుతుందని అన్నారు బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి 42% రిజర్వేషన్లను ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు బీసీ లందరూ ఐక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేస్తామని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ తో పాటు కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభు, కూన సంతోష్, కిరణ్, బుచ్చి రాములు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, కంది మండల అధ్యక్షుడు రఘుగౌడ్, చేర్యాల ఆంజనేయులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బంద్ ప్రశాంతం..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు బెల్లంపల్లి పట్టణ బంధు సంపూర్ణంగా కొనసాగింది.ఈ బంద్ లో కాంగ్రెస్,సిపిఐ,బిఆర్ఎస్,టిడిపి లతో పాటు పలు రాజకీయ పాల్గొని బంద్ ను విజయవంతం చేశాయి.పట్టణంలోని వ్యాపారస్తులు విద్యాసంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బందుకు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు జెఎసి తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 42శాతం బిసి రిజర్వేషన్ కొరకు భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు ప్రజలు,ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగెల్లి జయరాం యాదవ్,సీనియర్ నాయకులు మునిమంద రమేష్,ఎర్ర సువర్ణ,అల్లం కిషన్,సోకాల రవి,కొలిపాక శ్రీనివాస్,బబ్లు,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య,బొంతల లక్ష్మీనారాయణ,రత్నం రాజం,రాం చందర్,తిలక్,ప్రజా సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.పట్టణంలో బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు,రూరల్ సిఐ సిహెచ్ హనోక్,ఎస్ఐలు సిహెచ్ కిరణ్,రాకేష్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## డబ్బు వివాదం వ్యక్తి దారుణ హత్య.

- రూ.2050 చెల్లించక ఘాతుకానికి పాల్పడ్డ నిందితుడు.

- నలుగురిలో పరువూ తీశాడని కత్తితో దాడి.

- వివరాలు వెల్లడించిన డిఎస్పి




లోకల్ గైడ్/తాండూర్: డబ్బు వివాదం వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన ముడవత్ రవి (39), తాండూరు వికారాబాద్ ప్రధాన రహదారికి పక్కన వ్యవసాయ పొలం ఫామ్ హౌస్ లో పనిచేసే బాలయ్య అనే వ్యక్తికి మద్యం సేవించే అలవాటు ఉండేది. ఈ క్రమంలో తనకు తాగాలి అనిపించినపుడు మృతుడు రవి వద్దకు వచ్చి మందు కోసం డబ్బులు తీసుకొని వెళ్లేవాడు. అయితే మొత్తం డబ్బు రూ .2050 కావడంతో... తిరిగి నా డబ్బు నాకు చెల్లించు అని బాలయ్యపై ఒత్తిడి చేయడమే కాకుండా, గ్రామస్తులు ముందు తనను అవమానపరిచాడని ఇద్దరి మధ్య గొడవ జరిగింది.దీంతో నలుగురిలో నా పరువు తీశాడని అవమానానికి గురి అయిన నిందితుడు బాలయ్య, ఎలాగైనా రవిని అంతమొందించాలని మనసులో కక్ష పెంచుకొని 12/08/2023 రాత్రి 9:30 సమయంలో రవిని నమ్మించి బాగా మద్యం తాగించి, కత్తితో కడుపులో పొడిచి హత్య చేసినట్లు ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి మృతుడి సొంత సోదరుడు మూడవ గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశాము. దర్యాప్తులో భాగంగా, సుమారు రెండు సంవత్సరాల తర్వాత నిందితుని సిద్దిపేటలో పట్టుకొని అరెస్టు చేశాం. ఏ క్రమంలో హత్యకు సంబంధించి విచారించగా, నేరాన్ని ఒప్పుకొని ఉద్దేశపూర్వకంగానే చంపాను అని లొంగిపోయాడు. ఈ మేరకు నిందితుడు బాలయ్యను రిమాండ్ తరలించినట్లు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ నాగేష్, పెదేముల్ ఎస్సై వేణు కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివెంద్రంపల్లి రాజు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పద్మారంలో రోడ్డు పనులు ప్రారంభం



లోకల్ గైడ్, చౌదరిగూడ.:కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని జిల్లేడు చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని పద్మారం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 7 లక్షల 50 వేల రూపాయల మంజూరితో బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లేడు చౌదరి గూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో గ్రామాల అభివృద్ధిని ఎంత మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన అతి తక్కువ కాలంలోనే గ్రామాల అభివృద్ధి సంక్షేమం కోసం భారీ ఎత్తున నిధులను మంజూరు చేసి రోడ్లను బాగుపరచున్నదని వారు గ్రామ ప్రజలతో తెలిపారు. పద్మారం గ్రామంలోని బిటి రోడ్ల నిర్మాణాలకు భారీ ఎత్తున నిధులు మంజూరు జేసిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, గ్రామ మాజీ సర్పంచ్ చెన్ని గారి లక్ష్మీ సుధా నరసింహులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి సుధా నరసింహులు, కావలి నరసింహులు, దానగల మోహన్, భీమయ్య ,కృష్ణయ్య,, బొమ్మగల రామచంద్రయ్య, గాడుదుల లక్ష్మయ్య, చెన్నిగారి ఆనందం, కావలి యాదవ్ ,వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ

ఆదివారం -19- అక్టోబర్,- 2025

## నితిక ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ




చర్ల : లోకల్ గైడ్ :మండల పరిధిలో గల తేడా గ్రామంలో పండుగ సందర్భంగా మహిళల జీవితాల్లో ఆనందం, గౌరవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో నితీక ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రసన్న కంజర్ల పర్యవేక్షణలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేడుకలకు, గౌరవానికి సాంప్రదాయక చిహ్నమైన చీరలను గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మహిళలకు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సామాధిక కార్యకర్త బర్ల కమలా రావు, గ్రామ వాస్తవ్యులు నిట్టా రాజు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల మహిళా కార్మికులు కి దీపావళీ సందర్భంగా చీరల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు అనేకం జరగాలని, వక్తలు కోరగా డైరెక్టర్ నిఖిల్ ఎల్లప్పుడూ తమ చారిటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు బావ్య రెడ్డి, సింధు ఆరుట్ల, కుప్పాల నిఖిల్ కుమార్ (మెడికల్ వింగ్ డైరెక్టర్) తో పాటు ఇతర సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. వారి భాగస్వామ్యం సమాజ సంక్షేమం పట్ల సంస్థకున్న నిబద్ధతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి రమణ, కే రాజా రావు, కే సతీష్, కే వికాస్, కే వెంకట్ పంచాయితీ సిబ్బంది మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం బంద్ విజయవంతం

### -42 శాతం రిజర్వేషన్ సాధనకై బీసీ సంఘాల ఉద్యమం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): కంజర్ల కృష్ణమూర్తి చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ సంఘం, బీసీ ఐక్యవేదిక పిలుపుమేరకు రామచంద్ర పురం శేరిలింగంపల్లి ప్రాంతాలలో బంద్ విజయవంతంగా జరిగింది. బీజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం తదితర పార్టీలు బంద్‌కు మద్దతు తెలిపాయి. బీహెచ్ఈఎల్ రామచంద్రపురం బస్‌డిపో ముందు ధర్నా నిర్వహించ గా, ఒక్క బస్సు కూడా బయటకు రాలేదు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..42శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం కొనసాగుతుంది అన్నారు. విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..ఇది ప్రారంభం మాత్రమే, బీసీలకు అన్ని రంగాలలో న్యాయం వచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంద్‌లో తీవ్ర ఉద్రిక్తత

### పవన్ మోటార్స్ నెక్సా షో రూమ్ పై రాళ్ల దాడి చేసిన బి జె పి బీసీ సంఘం నాయకులు





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్.). నల్లగొండ చెర్లపల్లి పరిధిలో బీసీ బంద్ నేపధ్యంలో స్వచ్ఛందంగా బీసీ బంద్ పాటిస్తున్న పవన్ మోటార్స్ పైనా మూసి ఉన్నా పవన్ మోటార్స్ నెక్సా షో రూమ్ అద్దాలు పగలగొట్టిన బీజేపీ బీసీ నాయకులపై పవన్ మోటార్స్ నెక్సా పోలీస్ ఫిర్యాదు చేయడం జరిగింది, పవన్ మోటార్స్ ఎమ్ డీ చంద్ర పవన్ రెడ్డి మంత్రి అన్న కుమారుడు కాబట్టి రాజకీయ కారణము చేత ఉద్దేశపూర్వకంగా ఈ ఉద్రికతకు కారణం అని తెలియ జేయడం జరిగింది.

## డిసిసి అధ్యక్ష పదవి బండి ప్రభాకర్ కె ఇవ్వాలి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్ష పదవి టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ కి ఇవ్వాలని పట్టణ మైనార్టీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో వారు మాట్లాడుతు గత 20సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి ఎనలేని వారు పేర్కొన్నారు.పదవుల కోసం ఎంతోమంది పార్టీ ఫిరాయించినప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీని వీడిన సందర్భాలు లేవని అంతేకాకుండా పార్టీ పెద్దలు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా ఆయన కృషి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.అంతేకాకుండా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపుకు అహోరాత్రులు ఆయన పడిన కష్టం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తో పాటు జిల్లాలోని ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుసునని అన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ నాయకులు కార్యకర్తలు అందరిని ఒకే తాటిపై నడిపించిన నాయకుడని అన్నారు.అందుకే డిసిసి జిల్లా అధ్యక్ష పదవికి ఆయనే అర్హులని ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే కూడా కృషి చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఎంఎ సలీం,మొయినుద్దీన్,షరీఫ్,బాబ్జాని,ఇంతియాజ్,అనీఫ్,ఖలీల్,ఖదీర్ జాఫర్,జాకీర్, ఫయాజ్,జహీర్,సాదిక్ పాషా,ముజీబ్,యాకూబ్,రఫీ, షఫీ,షారుక్,మొహమ్మద్,బాబా తాజుద్దీన్,తాజ్ అన్వర్,ముంతాజ్,ఫారూఖ్,జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో బీసీలకు

### 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా బంద్ సంపూర్ణం

శంషాబాద్ , అక్టోబర్ 18: (లోకల్ గైడ్)శంషాబాద్ పట్టణం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వివిధ రాజకీయ పక్షాలు, నేతలు , కుల సంఘాలు నిర్వహించిన బంద్ సంపూర్ణమైంది. శంషాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి రాళ్లగూడ చౌరస్తా వరకు సాగింది.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. బిజెపి ద్వంద్వ వైఖరిని విడనాడి, బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.బిజెపి మద్దతు ఇస్తున్నట్టు చెప్పి, అమలు విషయంలో వెనుకడుగు వేయడం సిగ్గుచేటనీ మండిపడ్డారు. రాష్ట్రంలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ రిజర్వేషన్ అమలు కోసం ఎవరూ కదలలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం బీసీల హక్కుల పట్ల నిర్లక్ష ధోరణి ప్రదర్శిస్తున్నదని ఆరోపిస్తూ, దానికి వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. బీసీలు ఇక మభ్యపడి కాకుండా బిజెపి ఏ చట్టం అడ్డుకుంటుందో అర్థం చేసుకోవాలని, రిజర్వేషన్ల సాధన కోసం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగపరమైన చర్యలు తీసుకొని చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో మండల, పట్టణ కమిటీలను ప్రకటించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట మండలం, మున్సిపాలిటీలల్లో రానున్న లోకల్ బాడీ, మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఐదుగురు సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. మండల కమిటీలో ఎద్దు సత్యనారాయణ ( వర్ధన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ), కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ( ఐనవోలు దేవస్థానం చైర్మన్ ), నరుకుడు వెంకటయ్య ( వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ),అబ్బిడి రాజీరెడ్డి (వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు), మహ్మద్ చోటే వలీ ( వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు), పత్రి భాను ప్రసాద్ ( యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ), పట్టణ కమిటీలో ఎద్దు (వర్ధన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ), కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ( ఐనవోలు దేవస్థానం చైర్మన్ ), నరుకుడు వెంకటయ్య ( వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ), అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ( మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ),మైస సురేష్( పట్టణ అధ్యక్షుడు ) లను ప్రకటించారు.

## మానవత్వం ఇంకా బ్రతికే ఉందనే నిదర్శనం.

నల్లగొండ లోకల్ గైడ్ :నల్గొండ నుండి మిర్యాలగూడకు ప్రయాణించిన నెమ్మాని సంధ్య ప్రయాణ






సమయంలో ఆటోలో ల్యాప్టాప్‌తో పాటు ?1500 నగదు మరిచిపోయారు. అయితే, ఆ ఆటో డ్రైవర్ ఎండి లతీఫ్ నిజాయితీతో, మానవత్వంతో ఆ ల్యాప్టాప్ మరియు నగదును సురక్షితంగా లినల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించారు.టూ టౌన్ ఎస్ఐ వై సైదులు వెంటనే తన సిబ్బందితో విచారణ జరిపి యజమాని అయిన నెమ్మాని సంధ్య ని సంప్రదించి, ఆమెకు ల్యాప్టాప్ మరియు నగదు మొత్తాన్ని స్వయంగా అప్పగించారు.ఈ సందర్భంలో ఎస్ఐ వై.సైదులు ఆటో డ్రైవర్ ఎండి లతీఫ్ ని అభినందించి, ఆయన నిజాయితీ, మానవత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లిహెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్ ఎంఏ ఫరూక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు నిజాయితీకి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన ఎండి లతీఫ్ కి అభినందనలు ఇలాంటి మంచితనం సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.

## కవిత 'జనం బాట' విజయవంతం చేయాలని విజ్ఞప్తి

### తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు

మేధావులతో సమాలోచన, ప్రజలతో మమేకం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ,తెలంగాణ ఆదివాసి జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మానుపాటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు హాజరై మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం, సమాన న్యాయం కోసం, నడుము బిగించిన ప్రజా నాయకురాలు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో అక్టోబర్ 25 న నిజామాబాద్ జిల్లా నుండి మొదలై తెలంగాణ 33 జిల్లాలలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు జరిగే జాగృతి జనం బాట ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పడినా ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రత్యేక చట్టాలను, హక్కులను, జీవోలను ఉల్లంఘిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పెరిగిన బీసీ జనాభా ప్రతిపాదిక మీద 42 శాతం రిజర్వేషన్ సాధనకై పోరాటం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై పోరాటం, ముఖ్యంగా తెలంగాణా ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రం వచ్చిన సాధించ లేని ఉద్యమ ఆకాంక్షలు, హామీలు ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలను జిల్లాల వారీగా తెలుసుకొని ఉద్యమ కార్యాచరణ దిశగా రాజకీయ పోరాటంతో సాధించుటకై నడుము బిగించిన నాయకురాలు కవిత జాగృతి జనం బాట పేరు మీద బిడ్డగా మీ దగ్గరికి కదలి రానున్నదని అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, సామాజిక కుల సంఘ నాయకుల ఆశీర్వాదం కొరకు ఉద్యమ గొంతుకై రానున్నదని మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుసాంగి వేణు, వరంగల్ జిల్లా జాగృతి ఆటో యూనియన్ అధ్యక్షులు కేతిరి సంతోష్ కుమార్, వరంగల్ జిల్లా జాగృతి ఆటో యూనియన్ అధ్యక్షులు గుగులోతు దేవేందర్ నాయక్, లోకిని సమ్మయ్య, ఓని సదానందం, భూనాద్రి రంజిత్, పాలకుర్తి నారాయణ, విజేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల బందుకు

### భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో విజయవంతం

**బిజెపి అండతో ఒక బీసీ ప్రధాని కేంద్రకాబినెట్లో 27 మంది మంత్రులు**

**రాష్ట్రంలో ఉండాల్సిన 8**

**మంత్రులు అయితే ముగ్గురు మంత్రులే ,కాంగ్రెస్ ఇదే బీసీల పట్ల చిత్తశుద్ధిలి**

వనపర్తి జిల్లా (లోకల్ గైడ్)కేంద్రంలో బీసీ సంఘాల బందుకు పిలుపునివ్వడంతో భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతుతో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిలో ర్యాలీగా వెళ్లి ఉన్న వాణిజ వర్తక సంస్థలు రోడ్డు రవాణా,విద్యాసంస్థలు షాపింగ్ మాల్ లో బందుకు సహకరించమని చెప్పి స్వచ్ఛందంగా బందుకు సహకరించడం జరిగింది తదనంతరం వనపర్తి రోడ్డు రవాణా సంస్థ బస్ డిపో ముందర ధర్నా కార్యక్రమం చేయడం జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో 42% రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి,కాంగ్రెస్ ప్రభుత్వమే కోర్టు కేసు వేసి అడ్డంపడుతున్నారు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా ప్రజలని మోసం చేస్తున్నారుజనాభాల శాతం పరంగా 52 ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 42 శాతం కాకి లెక్కలు చూపించారు,42% రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కాకుండా చట్టసభల్లో కూడా అమలు చేసి ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంత చిత్తశుద్ధి ఉంటే ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులనుండాలి ముగ్గురే ఉన్నారు ఉన్నవారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవి బీసీ వెల్ఫేర్,దేవాలయ,మత్స్యశాఖ కేటాయించారు మున్సిపాల్ అడ్మిషన్ రెవెన్యూ ఆర్థిక శాఖ లాంటి పెద్ద ఫోటోపోలియో ఇవ్వరు బీసీల పట్ల మొసలి కన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టులో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదుబీసీలలో ఆత్మఘోష ఉంది అంతర్మాదనం ఉంది కాబట్టి తెలంగాణలో బీసీలు సీఎం ప్రకటించింది ప్రధాన నరేంద్ర మోడీ క్యాబినెట్లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారు ఒక బీసీని ప్రధాని చేసిన ఘనత బిజెపి బిజెపి నిజాయితీని ఎవరు శంకరించలేరు మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం చూసి మాదిగ రిజర్వేషన్ చేశామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో,ప్రతి బీసీ ఇంట్లో సాధించాలనే తపన ఉంది బిసి రాజాధికారం కూడా సాధ్యమవుతుంది 42 రిజర్వేషన్ అమలు చేసేంతవరకు పోరాటం చేసామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు,మాజీ ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,చిత్తారి ప్రభాకర్,మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాములు, కదిరే మధ, జిల్లా పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు,నవీన్, అరవింద్,విజయ్,రాయన్న సాగర్,మధుసూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు ఉపేందర్, అంజి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రాజు,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చాణిక్య శివ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు

## 108 సిబ్బంది సమక్షంలో సిపిఆర్ పై అవగాహన




తుర్కపల్లి అక్టోబర్ 17( లోకల్ గైడ్)యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం రైతు వేదిక దగ్గర తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, పోలీస్ శాఖ ,ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఎంపీడీవో గ్రామ ప్రజల సమక్షంలో ప్రతి ఒక్కరు సిపిఆర్ ఎలా చేయాలని చేసి చూపించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఆఫీసుల్లో , తమ ఇంట్లో గానీ బయట బహిరంగ ప్రదేశాల్లో గాని ఎక్కడైనా వ్యక్తులు పడిపోతే ముందస్తుగా మనము గుర్తించాల్సింది ఆలోచన రావాల్సింది సిపిఆర్ చేయాలి అని ,ఆ సిపిఆర్ ఎలా చేస్తే బాగుంటుంది అనే అవగాహన 108 సిబ్బంది కల్పించారు. ఆగిపోయిన గుండెను 30 చెస్ట్ కంప్రెషన్స్ రెండు శ్వాసలు ద్వారా రెండు నిమిషాలలో 100 చెస్ట్ కంప్రెషన్స్ ఇవ్వడం వల్ల ఆ యొక్క వ్యక్తి కి సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే వీలుంటుందన్నారు .కావున ప్రతి ఒక్కరు కూడా సిపిఆర్ పై అవగాహనను పెంచుకోవాలి తెలిపారు . తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుచిత రెడ్డి, డాక్టర్ మోటకొండూరు మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు స్కూల్ టీచర్లు పోలీసు శాఖ సిబ్బంది రైతు వేదిక సభ్యుల ఆధ్వర్యంలో వైద్య బృందం తుర్కపల్లి 108 సిబ్బంది ఈఎంటి శశి కిరణ్, పైలట్ రాకేష్ ను ప్రశంసించారు.

## రాజ్యాంగ సవరణ చేయాల్సిన వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరం



వనపర్తి జిల్లా అక్టోబర్( లోకల్ గైడ్)వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ బంద్ జనాభాలో మేము ఎంతో అంత రిజర్వేషన్ వాట ఇవ్వాల్సిందే. బస్ డిపో ముందు బైఠాయించిన బి.ఆర్.ఎస్ నాయకులు. బి.సిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బి.సి సంఘాల ఆధ్వర్యములో చేపట్టిన బంద్ కు మద్దతు ఇస్తూ బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బి. సిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.డిల్లీలో



పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు.దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.బి. సిలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్,బి.జె.పిల కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో గంధం.పరంజ్యోతి, సూర్యవంశం.గిరి,బండారు.కృష్ణ,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఇమ్రాన్, బాగ్యరాజ్, జె.శ్రీనివాసులు,డాక్టర్.డ్యానియల్, ప్యాట.తిరుపతయ్య,ముని కుమార్,నందిమల ్ల.సుబ్బు,మంద.రాము తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
ఆదివారం - 19- అక్టోబర్ - 2025

## జాబ్ మేళాకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు..

మందమరి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈనెల 26న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా 2025 కోసం ఎఎంసి క్రీడా మైదానాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ పలువురు సింగరేణి అధికారులతో శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆదేశాల మేరకు 26న ఉదయం 7గంటలకు బెల్లంపల్లిలోని ఎఎంసి గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి సంస్థ,నోబల్ ఎంపవరమెంట్ సంస్థలు సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ జాబ్ మేళాకు మందమర్రి,బెల్లంపల్లి,వరినర ప్రాంతాలలోని సుమారు7వేల మంది నిరుద్యోగ యువత రానున్నట్లు ఆయన తెలిపారు.ఈ జాబ్ మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,డిజిఎం ఎఫ్ అండ్ ఎఆర్ వివిఎస్ఆర్ కె ప్రసాద్,విటిసి మేనేజర్ శంకర్, డిజిఎంఈ అండ్ ఎం దూప్ సింగ్,సివిల్ ఎస్ఈ రాము,ఏరియా సర్వే ఆఫీసర్, బి దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ద్వంద వైఖరి విడ్డూరం ఎమ్మెల్యే మేఘారెడ్డి ......



వనపర్తి జిల్లా తెలంగాణ, (లోకల్ గైడ్)కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందనిఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశార తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారూ ఈ సందర్భంగా వారు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం పరుగు ర్యాలీని కొనసాగించి ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారుఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన బీసీ సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ , రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు రాజ్యాంగ సవరణ తోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు 56% జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారు ఈకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో... అశ్వారావుపేటలో బీసీ బంద్ విజయవంతం



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ అశ్వారావుపేట మండలంలో విజయవంతమైంది. ఉదయం నుండి అఖిలపక్ష రాజకీయ పార్టీలు, పలు సంఘాల నాయకులు అశ్వారావుపేట పురవీధుల్లోకి వచ్చి బందును పర్యవేక్షించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కై నినదించారు. బంద్ సందర్భంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ టిడిపి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీపీఎం సిపిఐ జనసేన బిజెపి పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరై బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని, ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో అశ్వారావుపేట మండల కేంద్ర%శీ% లో బీసీ సంఘాలు నిర్వహించిన బంద్ విజయవంతమైందని, బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, సయ్యద్ సలీం, గోకినేపల్లి ప్రభాకర్, తుమ్మ రాంబాబు, కట్రం స్వామి దొర, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, ఎస్కే ఫకీర్, మెట్ట వెంకటేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర బంధాలు. కుటుంబాలనే కాదు మానవతను కూడా చీల్చుతున్నాయి.



నల్లగొండ (లోకల్ గైడ్)ప్రేమ అనే పవిత్ర భావం ఇప్పుడు అనేక కుటుంబాలను రక్తసిక్తం చేస్తోంది.వివాహేతర సంబంధాల పేరుతో ప్రారంభమైన ఆకర్షణలు ఇప్పుడు హత్యలు, ఆత్మహత్యలు, కుటుంబ విఘాతం వంటి దారుణ పరిణామాలకు దారితీయటం మన సమాజానికి తీవ్రమైన హెచ్చరిక. ప్రేమ పేరుతో జరిగే మోసాలు మానవత్వాన్ని ధుంకెడుతున్నాయి.సామాజిక మాధ్యమాల ప్రభావం ం నకిలీ మాయల వలనేటి యుగంలో ఇన్స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ మాత్రమే కాదు ం స్నాప్‌చాట్ లాంటి ప్లాట్‌ఫారమ్‌లు కూడా వ్యక్తిగత జీవితాలను బహిర్గతం చేసి కొత్త ప్రమాదాలకు దారితీయడం పూర్తిగా నిజం. ఈ వేదికలలో తాత్కాలిక పరిచయాలు, ఆకర్షణలు, మాయమాటలతో అనేక మంది మోసపోతున్నారు. కొందరు మానసికంగా, ఆర్థికంగా, శారీరకంగా బాధితులవుతున్నారు.ఇలాంటి పరిచయాలు క్రమంగా కుటుంబ బంధాలను చిన్న బిన్నం చేస్తున్నాయి. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య నమ్మకం చెదరికొనేందున చిన్నారులు నిరాధారులవుతున్నారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్లో తల్లులు తమ పిల్లలను కనికరం లేకుండా రోడ్డు/బస్టాండ్‌లో వదిలిపెట్టడం వంటివి చూశాం ం ఇవి మనుష్యత్వానికి మచ్చలు.నల్గొండలో జరిగిన దారుణ ఉదాహరణ , పోలీసులు ఎదుర్కొన్న సవాళ్లు.నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఘటనను స్థానిక ప్రజలు ఇంకా మర్చిపోలే దు.ఒక తల్లి తన చిన్నారులను బస్టాండ్ వద్ద వదిలి ప్రియుడితో పరారయ్యారు. ఆ మహిళ ప్రియుడితో వెళ్ళిపోయి ఉండగా, ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి ఆమెను వెతికారు. మహిళపై మూడు రోజుల పాటు (పోలీసు కౌన్సెలింగ్) నిర్వహించిన తర్వాతుముగిసిన ప్రయత్నంతో ఆమెను భర్తకు కలిపించుకుని, పిల్లలతో ప్రారంభిక స్థితికి తిరిగి పంపించారు. మరొక మహిళ ముగ్గురు చిన్న పిల్లలు కలరుఆమె 15 రోజులు ప్రియుడితో వెళ్లింది, ఫిర్యాదుపై పోలీసులు చేదించి మూడు రోజుల కౌన్సెలింగ్ ద్వారా కుటుంబాన్ని పునఃసంయుక్తం చేశారు.ఇలా మరో ఘటనలో కూడా ఒక వివాహిత తన పిల్లల్ని వదిలేసి ప్రియుడితో విశాఖపట్నం (వైజాగ్) కి వెళ్లిన వ్యక్తి సందర్భంలో పోలీసులు ఫిర్యాదు అందుకొని చేదించి ఆ మహిళకు కౌన్సెలింగ్ ద్వారానే ఆమెకు అవగాహన కల్పించి ఆమెను భర్తకు, పిల్లలకూ తిరిగి పంపించారు.ఈ ఉదాహరణలు పోలీసులకు వచ్చిన నూతన సవాళ్లను చూపిస్తున్నాయి ం ఆమెలో మోసం, వాగ్దానం, బలవంతం వంటి అంశాలు న్యాయపరంగా నిరూపించడం కష్టమైనవి. సాక్ష్యాలు లేని కారణంగా అనేక కేసులు అస్పష్టంగా మిగిలిపోతున్నాయి.పోలీసులకు సవాళ్లుగా మారుతున్న కొన్ని తీర్పులు2018లో ఉన్న ఉన్నతస్థాయి తీర్పులయొక్క ప్రభావం స్పష్టమే ం వివాహేతర సంబంధం క్రిమినల్ నేరం కాకపోవడం వ్యక్తిగత స్వేచ్ఛను పెంపొందించిందంటే నిజమే. అలాగే సహజీవనం చట్టపరంగా గుర్తించబడ్డాయి. కానీ ఈ స్వేచ్ఛను దుర్వినియోగపర్చుకుంటే దాని కొనసాగింపునే 'స్వార్థపూరిత సంబంధాలు'గా మార్చుకుని కుటుంబాన్ని, పిల్లలను, మానవత విలువలను హానిచేస్తున్న సంఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి.పోలీసులకు కొత్త బాధ్యతలు విచారణ నుండి రీహాబ్ వరకువివాహేతర పరిస్థితుల నేపథ్యంలో కొన్ని కొత్త బాధ్యతలు ఏర్పడ్డాయి:సంబంధాల నిజసిద్ధతను, మోసం లేదా బలవంతాన్ని నిర్ధారించడంలో క్లిష్టతబీసాక్ష్యాల లేమితో కేసులు అస్పష్టంగా ఉండటంబాధితులను మానసిక, సామాజికంగా కుడా రక్షించాల్సిన కుటుంబాలను పునఃసంయుక్తం చేయడానికి కౌన్సెలింగ్, సామూహిక మార్గదర్శనం అవసరం.నల్గొండ టౌన్ ఎస్ఐ సైదులు సామాజిక సందేశం.నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు స్పష్టంగా తెలియజేశారు"వివాహేతర సంబంధాలు చివరికి బాధాకర పరిణామాలకే దారి తీస్తాయి. ప్రేమ అంటే హక్కు కాదు ం బాధ్యత. సోషల్ మీడియా ట్రాప్‌ల వల్ల జీవితాలు నాశనం చేయకూడదు. నిజమైన ప్రేమ ఎల్లప్పుడూ బాధ్యతతో ఉండాలి. సామాజిక దూషణ ం పెరుగుతున్న ధైర్యం (అమ్మతనం)ఇదే సమయంలో, కొన్ని వ్యక్తులలో పెరుగుతున్న అమిత ధైర్యం (అమ్మతనం) కూడా సామాజిక మంటగా మారుతున్నది ం కుటుంబ బంధాలను, పిల్లల హక్కులను పక్కన పెట్టి తాత్కాలిక ఆకర్షణలను ఎంచుకోవడాన్ని స్వాగతించకూడదు. ఇలాంటి చర్యలు కుటుంబానికి పెద్ద నష్టం జరగుతుంది అని అన్నారు.బాధ్యత, అవగాహన, సంరక్షణవివాహేతర సంబంధాలపై చట్టం ఇచ్చిన స్వేచ్ఛను సమాజం సురక్షితంగా, నైతికంగా ఆచరించాలంటే వ్యక్తులు తమ చర్యలకు బాధ్యత తీసుకోవాలి,సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాల యథార్థాన్ని గ్రహించి జాగ్రత్తగా ఉండాలి లపోలీసు , సామాజిక సేవ సంస్థలు మరింత ప్రాథమిక కౌన్సెలింగ్, అవగాహన కార్యక్రమాలను అమలు చేయాలికుటుంబాలు పిల్లలకు ప్రేమ, బాధ్యత, నైతిక విలువల నేర్పుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.ప్రేమ అంటే నిబద్ధత, స్వేచ్ఛ అంటే బాధ్యత, మానవత్వం అంటే కనికరం ం ఈ మూడు విలువలు ఉంటేనే సమాజం రక్షింపబడుతుంది అని అన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కురవిలో బంద్ నిర్వహించిన అఖిలపక్ష పార్టీలు



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల కురవి మండల ప్రతినిధి :కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాలని కొరవిలో బంద్ నిర్వహించి నేషనల్ హైవే 365 హైవే పై మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం సిపిఎం మండల బాధ్యులు నల్లపు సుధాకర్ సిపిఐ ఎంఎల్ నాయకులు గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జన గణన చేసి 56% పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదింపజేసి గవర్నర్ మరియు రాష్ట్రపతి ఆమోదానికి పంపగా బిజెపి తమ రాజకీయ ద్వంద విధానాలతో రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో ఆమోదింప చేయకుండా రాష్ట్రంలో ఒక మాట కేంద్రంలో మరో మాట చెబుతూ బీసీలకు మోసం చేస్తుందని ఇలాంటి పార్టీకి బీసీలు ఐక్యంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కరణం రాజన్న, ఆవిర మోహన్ రావు గంధసిరి శ్రీనివాస్ సామ పాపయ్య తురక రమేష్ కోటయ్య రాజేందర్ సైదులు సురేందర్ బుర్ర సమ్మయ్య దైవ భద్రయ్య బెడద వీరన్న బండారి రమేష్ దూదికట్ల సారయ్య కలగూరనాగరాజు, వీరన్న కొర్ని అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి. బీసీ బంద్ లో డిమాండ్ చేసిన బిఆర్ఎస్, బీసీసేన నాయకులు,

బీసీల న్యాయబద్ధమైన డిమాండ్

సాధన కోసం బిసి కుల సంఘాలు ఏకతాటిపైకి రావాలి.

మండలంలో బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం.



లోకల్ గైడ్, చౌదరిగూడ.:తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం బీసీల జనాభా ఉన్న గత ప్రభుత్వాల నుండి నేటి ప్రభుత్వాల వరకు అన్ని రంగాలలో బీసీలకు,తీవ్ర అన్యాయానికి గురయ్యారని బిఆర్ఎస్, బిసిసేన నాయకులు మండిపడ్డారు. తెలంగాణ బీసీ జేఏసీ, బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ లో ధర్నా, ర్యాలీ చేపట్టారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని నినాదాలు చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ కుల సంఘాలు, మైనార్టీ కుల సంఘాలు అలాగే బిఆర్ఎస్ పార్టీ, బీసీసేన సంఘాల జిల్లా మహిళా విభాగం కార్యదర్శి, ప్యాట జయ శ్రీకాంత్ ,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఆఫీస్ తో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు అధిక జనాభా శాతాన్ని ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని మాట ఇవ్వడం అందరికి తెలిసిందే నన్నారు. ఇచ్చిన మాట సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మేమెంతో మా వాటా అంతే ఉండాలని, లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సాధన కోసం ఎంతటి ఉద్యమాలను చేపట్టడం జరిగిందో అదే స్ఫూర్తితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించే వరకు అంతే పెద్ద ఎత్తున బిసి ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సేన జిల్లా మహిళా విభాగం కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ , బిసి సేన మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య, బీసీ సెల్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గిరిబాబు అమృతం దామోదర్ బో యరాజు ఎలుక గూడ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ నియోజకవర్గ సభ్యులు చిన్న బాలరాజు, శ్రీకాంత్, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఆఫీస్ , బాబురావ్, పిఎసిఎస్ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రమోద్ పంతులు, మోతిలాల్ నాయక్ , కోనేరు నర్సింగరావు, మాజీ ఎంపిటిసి రాములు, బి ఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు దీమా గణేష్ , తుమ్మలపల్లి బంగారు రామచంద్రయ్య, వడ్ల శ్రీనివాస చారి, శివరాజ్,బిఆర్ఎస్ , బీసీ సేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధించుకున్నట్లే బీసీ రిజర్వేషన్ సాధిస్తాం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): బీసీలంతా ఐక్యతతో పోరాడితేనే 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ అన్నారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. 42% బిసి రిజర్వేషన్ కోసం తెలంగాణ బందులో భాగంగా ఆరాంఘర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు ఒకటై ఏకధాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, వై శ్రీధర్, బండారి శంకర్, కృష్ణమాచారి, అడిగే అర్జున్, పి మల్లేష్ యాదవ్, సరికొండ వెంకటేష్, కోళ్లమిది యాదయ్య శేఖర్ నాయకులు పాల్గొన్నారు

## బైరంపల్లి గ్రామంలో హైమాక్స్ లైట్ల ప్రారంభం పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ నిధుల ద్వారా ఏర్పాటు

సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ కొందుర్గ్ )రంగా రెడ్డి జిల్లా కొందుర్గు మండలం, బైరంపల్లి గ్రామంలో పాలమూరు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ నిధుల ద్వారా ఏర్పాటుచేసిన హైమాక్స్ లైట్స్ ను బూత్ అధ్యక్షులు చిన్నయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా మాత్రమే జరుగుతున్నాయని, గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలను అంధకారంలోకి నెట్టాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పాటు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. హైమాక్స్ లైట్లు ఏర్పాటు వల్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అరుణమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి, బోయ శంకర్, ఈసరి సత్యనారాయణ, పేట అశోక్, బోయ అశోక్, యాదయ్య, గడ్డమీది రవి, కృష్ణ, గోపాల్, మల్లేష్, కావలి యాదయ్య, గౌరీ శంకర్, గణేష్, సాయి, శ్రీకాంత్, విజయ్, ఆగమయ్య, రాజు, రామస్వామి, శివకుమార్, యాదయ్య, వీరన్న, శేఖర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వంగాల అనిల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కాంగ్రెస్ పార్టీ నాయకులు, సహస్ర ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ వంగాల అనిల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు అనిల్ రెడ్డి శ్రేయోభిలాషులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రెడ్డి జాగృతి, వివిధ పార్టీల నేతలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# టారిఫ్ అమలు నేపథ్యంలో భారత్ నుంచి పెరిగిన ఐఫోన్ ఎగుమతులు



: ఐఫోన్ తయారీ కంపెనీ యాపిల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ భారాన్ని తప్పించుకునేందుకు పెద్ద ఎత్తున భారత్ నుంచి ఎగుమతులను పెంచింది.

తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చిలో కంపెనీ మొత్తం రూ. 20,000 కోట్ల విలువైన ఐఫోన్‌లను భారత్ నుంచి ఎగుమతి చేసింది. ఈ మొత్తం గతేడాది మార్చిలో చేసిన రూ. 11,000 కోట్ల కంటే రెట్టింపు కావడం గమనార్హం. అంతేకాకుండా 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేసిన రూ. 85,000 కోట్ల ఎగుమతులను 2024-25లో రూ. 1.50 లక్షల కోట్లకు పెంచిందని ఎకనమిక్ టైమ్స్ పేర్కొంది. ఐఫోన్‌ల తయారీ భారత్, చైనాలలో మాత్రమే జరిగాయి. రెండు దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వరుసగా 26 శాతం, 54 శాతం సుంకాలను విధించారు. ఈ నేపథ్యంలో టారిఫ్ ప్రభావం కారణంగా ఇప్పట్లో ఐఫోన్ ధరలు పెంచే ఆలోచన లేదని యాపిల్ స్పష్టం చేసింది. టారిఫ్ అమలు పరిణామాల మధ్య రవాణా రద్దీ నుంచి తప్పించుకునేందుకు, అమెరికాలోని వేర్‌హౌస్‌లలో తగినంత నిల్వలను కలిగి ఉండటం ద్వారా ధరలను స్థిరంగా ఉంచవచ్చని యాపిల్ భావిస్తోంది. కొత్త టారిఫ్‌ల వల్ల పడబోయే ప్రభావం ఎంతనే దానిపై స్పష్టత వచ్చే వరకు ఐఫోన్ ధరలను పెంచకూడదని కంపెనీ ప్రయత్నిస్తోంది.

**మరోవైపు, అమెరికాకు వెళ్లే చైనా, వియతాం ఎగుమతులపై ట్రంప్ అధిక సుంకాలను విధించడంతో ప్రధాన కంపెనీలు గ్లోబల్ తయారీ, ఎగుమతుల విషయంలో అప్రమత్తమయ్యాయి. ఇందులో భాగంగానే యాపిల్‌తో పాటు మరో స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ శాంసంగ్ భారత్‌లో**

'మేక్ ఇన్ ఇండియా'కు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నాయి. కస్టమ్స్, నియంత్రణా అవసరాలతో ప్రధానమైన లాజిస్టిక్స్ విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, అమెరికా సరఫరాను సజావుగా కొనసాగించేందుకు అవసరమని కంపెనీలు భావిస్తున్నాయి. యాపిల్ ఇప్పటికే అమెరికాకు రవాణా చేసే ఐఫోన్‌ల విషయంలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించింది. భారత్‌లో తయారయ్యే వాటిని అమెరికాకు మాత్రమే రవాణా చేస్తున్నారు. యూరప్, లాటిన్ అమెరికా, ఇతర ఆసియా మార్కెట్లకు చైనా ఫ్యాక్టరీల నుంచి సరఫరా అవుతున్నాయి. ఒకవిధంగా, తాజా పరిణామాలు భారత్‌లో ఐఫోన్‌ల ఉత్పత్తిని మరింత పెంచుతుంది. దేశీయంగా ఐఫోన్ తయారీ విస్తరణకు అవకాశాలు ఉన్నాయని భారత సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. శాంసంగ్ సైతం వియత్నాంపై ఎక్కువ సుంకాల వల్ల భారత మార్కెట్‌ను ప్రధాన రవాణా కేంద్రంగా చూడాలని భావిస్తోంది.

వియత్నాం ప్రభుత్వం అమెరికాతో చర్చలు జరుపుతున్నప్పటికీ, అది తాత్కాలికమే నని, భారత్‌లో మేక్ ఇన్ ఇండియా ద్వారా ఎక్కువ ప్రయోజనాలు లభించవచ్చనే ఆలోచనలో ఉన్నట్టు పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# రోబో "గుర్రం" వచ్చేసింది! హైడ్రోజ





న్ ఇంజిన్ శక్తితో నడిచే ఏఐ రోబోట్

: చైనా, జపాన్, అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో రోబోల వాడకం పెరుగుతుంది. అయితే ఇప్పటి వరకు రకరకాల హ్యూమనాయిడ్ రోబోలు, రోబో కుక్కలను మాత్రమే చూసి ఉంటారు. ఇప్పుడు ఆ జాబితాలోకి రోబో ఏఐ గుర్రం సైతం వచ్చేసింది. గుర్రం మాదిరిగా మనిషిని కూర్చోబెట్టుకొని కొండలు, గుట్టలు ఎక్కేస్తోంది. అవును మీరు విన్నది నిజమే.. జపాన్‌కు చెందిన ప్రపంచ దిగ్గజ వాహనాల కంపెనీ కవాసకీ ఈ గుర్రాన్ని సృష్టించింది.

కొన్ని శతాబ్దాల క్రితం ఎక్కడికి వెళ్లాలన్న గుర్రపు బండ్లు, గుర్రాలపై స్వారీ చేసుకుంటూ ఎంత దూరమైన వెళ్లేవారు. ఆ కాలంలో సరైన రోడ్డు వ్యవస్థ లేకపోవడంతో గుట్టలు, కొండలు, కాలువలు దాటేందుకు గుర్రాలను ఎక్కువగా వాడేవారు.

ఈ నేపథ్యంలోనే నేడు టెక్నాలజీని ఉపయోగించి రోబోట్ గుర్రం కోర్లియోని ప్రముఖ వాహనాల కంపెనీ కవాసకీ డిజైన్ చేసింది. ఈ రోబోకు సంబంధించిన వీడియోలు తాజాగా నెట్టింట వైరల్‌గా మారాయి. జపాన్‌లోని ఒసాకా కన్సాయ్ ఎక్స్‌పో కవాసకీ కోర్లియో 4- కాళ్ల గుర్రాన్ని ఆవిష్కరించింది. హైడ్రోజన్ పవర్ ఇంజిన్ శక్తితో నడిచే రోబోట్ సింహం రూపం ప్రేరణతో డిజైన్ చేశారు. అదేవిధంగా గుర్రపు స్వారీ మాదిరిగానే దానిపై రైడ్ చేయవచ్చు.

అయితే ఈ కవాసకి కోర్లియో అనేది ప్రస్తుతం కాన్సెప్ట్, ప్రోటోటైప్ దశలోనే ఉందని కంపెనీ చెబుతోంది. ఈ క్రమంలోనే సంస్థ ఆవిష్కరణలో ఓ వీడియో రిలీజ్ చేసింది. అందులో హెల్మెట్ ధరించిన మనిషి కోర్లియోపై కూర్చోబెట్టుకోని గుట్టలు దిగడం, సింహం మాదిరిగా వేరే చోటుకి జంప్ చేయడం చేస్తోంది. మంచు కొండలపై సైతం జంప్ చేస్తోంది.

ఒక వ్యక్తి కూర్చునే వీలు ఉంది. ఇక, వీడియో వైరల్ కావడంతో ఇది త్వరగా మార్కెట్లోకి అందుబాటులోకి రావాలని వాహన ప్రియులు కోరుకుంటున్నారు. కార్టూన్ నెట్‌వర్క్‌లో చూపించే ఓ డ్రాగన్ రోబో ఈ కోర్లియో ఉందని నెటిజన్లు దానికి ఆకర్షితులయ్యారు.

# అదిరే ఫీచర్లు.. ధర కూడా తక్కువ.. ఏప్రిల్‌లో రిలీజ్ అవుతున్న బెస్ట్ మొబైల్స్



: ఏప్రిల్‌లో భారతదేశంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లు లాంచ్ అవుతాయి. రియల్‌మే నార్జో 80x 6000mAh బ్యాటరీతో వస్తుంది. వివో V50e సోనీ IMX882 కెమెరాను కలిగి ఉంటుంది. iQOO Z10x గేమర్స్ కోసం ఉంటుంది. రియల్‌మే నార్జో 80 ప్రోలో డైమెన్సిటీ 7400 చిప్ ఉంటుంది. iQOO Z10 లో 7300mAh బ్యాటరీ ఉంటుంది. అన్ని ఫోన్‌లలో 120Hz డిస్ప్లే లేదా పెద్ద బ్యాటరీ వంటి ఫీచర్లు ఉంటాయి. ఇవి అమెజాన్‌లో అందుబాటులో ఉంటాయి. ఏసర్ ఫోన్లు కూడా త్వరలో రావచ్చు.వేసవి సెలవులకు ముందే మార్కెట్లోకి వచ్చే ఏప్రిల్‌లో భారతదేశంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లు లాంచ్ కానున్నాయి. బడ్జెట్-ఫ్రెండ్లీ నుండి హై-ఎండ్ హ్యాండ్‌సెట్‌ల వరకు, ఈ ఫోన్‌లు అన్ని రకాల కొనుగోలుదారుల అవసరాలను తీరుస్తాయి. రియల్‌మే నార్జో 80x 6,000mAh బ్యాటరీతో బడ్జెట్ ఫోన్ అవుతుంది. అయితే వివో V50e వక్ర డిస్ప్లేతో కెమెరా-ఫోకస్డ్ ఫోన్ అవుతుంది. బడ్జెట్ గేమర్స్ కోసం, **iQOO Z10x** కూడా త్వరలో ప్రారంభిస్తుంది. రాబోయే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో పెద్ద బ్యాటరీ లేదా **120Hz** డిస్ప్లే వంటి ఫీచర్లు ఉంటాయి. ఈ ఫోన్‌లు అమెజాన్‌లో అందుబాటులో ఉంటాయి. ఇక్కడ స్పెసిఫికేషన్లు, ఫీచర్ల గురించి సమాచారం మైక్రోసైట్‌ల ద్వారా తెలుపుతుంది. ఏసర్ త్వరలో భారతదేశంలో కొత్త స్మార్ట్‌ఫోన్‌లను కూడా విడుదల చేయవచ్చు. కానీ తేదీ లేదా వివరాలను కంపెనీ లేదా అమెజాన్ ఇంకా వెల్లడించలేదు.ఏప్రిల్‌లో భారతదేశంలో లాంచ్ అవుతున్న స్మార్ట్‌ఫోన్‌లు:

రియల్‌మి నార్జో 80x లాంచ్ :

**ఎప్పుడు: ఏప్రిల్ 9**

ప్రధాన ఫీచర్: 6,000mAh బ్యాటరీ

ఈ ఫోన్ MediaTek Dimensity 6400 చిప్ ద్వారా శక్తిని పొందుతుంది. 120Hz డిస్ప్లేను కలిగి ఉంటుంది. దీనిలోని 6,000mAh బ్యాటరీ రెండు రోజుల వరకు ఉంటుందని.. 45W ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుందని పేర్కొంది. రియల్‌మీ ప్రకారం, ఇది 7.94**mm** సన్నగా 197 గ్రాముల బరువు ఉంటుంది. ఇది fps69 రేటింగ్ మిలిటరీ-గ్రేడ్ షాక్ రెసిస్టెన్స్ కూడా కలిగి ఉంది.

రియల్‌మే నార్జో 80 ప్రో

**లాంచ్ ఎప్పుడు: ఏప్రిల్ 9**

ప్రధాన ఫీచర్లు: డైమెన్సిటీ 7400 చిప్‌సెట్ 4nm డైమెన్సిటీ 7400 చిప్‌తో, ఈ ఫోన్ రూ. 20,000 కంటే తక్కువ ధరకే గొప్ప పనితీరును అందిస్తుంది. ఇది 120Hz స్క్రీన్‌ను కలిగి ఉంటుంది. 4,500nits వరకు గరిష్ట ప్రకాశంతో ఉంటుంది. 90fps వద్ద BGMI కి మద్దతు ఇస్తుంది. ఇది 6,000mAh బ్యాటరీతో 80W ఛార్జింగ్, బైపాస్ ఛార్జింగ్ ఫీచర్‌ను కూడా కలిగి ఉంటుంది. ఇది **7.55mm** సన్నగా, 179 గ్రాముల బరువు ఉంటుంది.

వివో V50e

**లాంచ్ ఎప్పుడు: ఏప్రిల్ 10**

ప్రధాన ఫీచర్లు: సోనీ IMX882 సెన్సార్ వివో V50e డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌ను కలిగి ఉంటుంది. ఇందులో సోనీ IMX882 ప్రైమరీ సెన్సార్ , అల్ట్రావైడ్ కెమెరా ఉంటాయి. దీనికి 50 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరా కూడా ఉంటుంది. IP69 రేటింగ్‌తో, ఇది నీటి అడుగున ఫోటోగ్రఫీకి మద్దతు ఇస్తుంది. ఇది క్వాడ్ కర్వ్ డిస్ప్లే , AI లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.

iQOO Z10

**లాంచ్ ఎప్పుడు: ఏప్రిల్ 11**

ప్రధాన ఫీచర్: 7,300mAh బ్యాటరీ బ్యాటరీ లైఫ్ గురించి ఆందోళన చెందుతున్న వారికి,iQOO Z10 7,300mAh బ్యాటరీ, 90W ఫ్లాష్‌ఛార్జ్ సపోర్ట్‌ను కలిగి ఉంటుంది. ఇది 7.89mm సన్నగా, 199 గ్రాముల బరువు ఉంటుంది. స్నాప్‌డ్రాగన్ 7s Gen 3 చిప్, 12GB RAM, 256GB స్టోరేజ్, క్వాడ్ కర్వ్ AMOLED స్క్రీన్ 5,000nits వరకు పీక్ బ్రైట్‌నెస్ వంటి ఫీచర్లు ఇందులో కనిపిస్తాయి.

iQOO Z10

**లాంచ్ ఎప్పుడు: ఏప్రిల్ 11**

ప్రధాన ఫీచర్లు: డైమెన్సిటీ 7300 చిప్‌సెట్ iQOO Z10 తో పాటు వచ్చే iQOO Z10x, 4nm డైమెన్సిటీ 7300 చిప్‌తో అమర్చి ఉంటుంది.

దీనికి 8GB RAM, 256GB స్టోరేజ్ ఉంటుందని భావిస్తున్నారు. 6,500mAh బ్యాటరీ,డ్యూయల్ రియర్ కెమెరా సెటప్‌తో, దీనిని రూ. 15,000 లోపు లాంచ్ చేయవచ్చు.



# స్ట్రాబెర్రీలను తరచూ తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!

చూసేందుకు ఎరుపు రంగులో స్ట్రాబెర్రీలు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. వీటిని తినేందుకు చాలా మంది ఎంతో ఆసక్తిని చూపిస్తుంటారు. స్ట్రాబెర్రీలతో సాధారణంగా కేక్‌లు, ఐస్ క్రీములను తయారు చేస్తుంటారు. ఈ ఫ్లేవర్ అంటే చాలా మందికి ఇష్టమే. స్ట్రాబెర్రీ ఫ్లేవర్ తో కూడిన చిరు తిండ్లను కూడా ఎక్కువగానే తింటారు. అయితే ఆరోగ్య పరంగా చూసుకుంటే స్ట్రాబెర్రీలు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు వీటిల్లో ఉంటాయి. స్లాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. 80 గ్రాముల స్ట్రాబెర్రీలను తింటే సుమారుగా 26 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. 0.5 గ్రాముల ప్రోటీన్లు, 0.4 గ్రాముల కొవ్వు, 4.9 గ్రాముల పిండి పదార్థాలు, 13 గ్రాముల ఫైబర్, 136 మిల్లీగ్రాముల పొటాషియం, 49 మైక్రోగ్రాముల ఫోలేట్, 46 మిల్లీగ్రాముల విటమిన్ సి ఉంటాయి.

## బరువు తగ్గవచ్చు..

స్ట్రాబెర్రీలలో క్యాలరీలు చాలా తక్కుగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే విటమిన్ సి వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గుండెను రక్షిస్తాయి. గుండె కండరాలు వాపులకు గురి కాకుండా చూస్తాయి. దీంతో హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి.

## గుండె ఆరోగ్యానికి..

స్ట్రాబెర్రీలలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పొటాషియం, విటమిన్ సి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. పైగా ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కనుక ఈ పండ్లు షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. తరచూ స్ట్రాబెర్రీలను తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు తరచూ స్ట్రాబెర్రీలను తింటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. స్ట్రాబెర్రీలను తరచూ తింటుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.

## మెదడు యాక్టివ్‌గా మారుతుంది..

స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య రాకుండా చూస్తాయి. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా ఉంటుంది. చురుగ్గా పనిచేస్తుంది. స్ట్రాబెర్రీలను తరచూ తింటే మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ విధంగా తరచూ స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే వీటిని రోజుకు ఒక కప్పు మోతాదుకు మించి తినకూడదు.





# ముందే పసిగడదాం..



మహిళల్లో హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. ప్రారంభంలోనే లక్షణాలు బయటపడుతున్నా.. వాటిని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు. అయితే.. మహిళల్లో గుండె జబ్బుల ముప్పును ముందుగానే పసిగట్టొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో స్పందిస్తే.. ఆకస్మిక మరణాల నుంచి బయటపడొచ్చనీ అంటున్నారు.కడుపులో అసౌకర్యం: చాలామంది మహిళలు గుండెజబ్బు లక్షణాలను జీర్ణ సమస్యలుగా పొరబడుతుంటారు. వికారంగా ఉండటం, వాంతులు, ఛాతీలో మంటను గ్యాస్, అల్సర్‌గా భావిస్తారు. అయితే, ఇలా కడుపులో అసౌకర్యంగా ఉండటం కూడా గుండె సమస్యకు సంకేతమే!ద

చల్లని చెమటలు: ఎలాంటి శారీరక శ్రమ లేకపోయినా.. కొందరిలో అకస్మాత్తుగా చల్లని చెమటలు పడుతుంటాయి. కానీ, చాలామంది దీనిని వేడి ఆవిర్లు, ఆందోళనతో వచ్చే చెమటగా భావిస్తుంటారు. గుండెపోటు వచ్చేముందు చల్లని చెమటలు పడుతుంటాయి.శరీర భాగాల్లో నొప్పి: గుండెనొప్పి ఎప్పుడూ ఛాతీలోనే రాదు. మహిళల్లో ఎక్కువగా మెడ, దవడ, వీపు పైభాగంలో, భుజాలలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కానీ, చాలామంది కండరాల ఒత్తిడిగా భావిస్తుంటారు. చికిత్సలో నిర్లక్ష్యం చేస్తుంటారు.శ్వాస ఆడకపోవడం: తేలికపాటి శ్రమ చేసినా.. కొందరిలో శ్వాస ఆడదు. ఈ సమస్యను ఆందోళన, శ్వాసకోశ సమస్యగా పొరపాటు పడుతుంటారు. వైద్య సేవలకు నిరాకరిస్తారు. ఇదికూడా గుండె సమస్యకు సంకేతమే!తలతిరగడం: బలహీనంగా ఉండటం, తల తిరగడం, స్పృహ కోల్పోతున్నట్లు అనిపించడం కూడా గుండె సమస్యను సూచిస్తుంది. సరిగ్గా తినకపోయినా ఇలాంటి సమస్యలే కనిపిస్తాయని అనుకుంటారు.కాళ్లలో వాపులు: కాళ్లు, చీలమండలు, పాదాలలో వాపు వస్తే.. మధుమేహం, గాయాలుగా భావిస్తారు. కానీ, గుండె రక్తాన్ని సమర్థంగా పంప్ చేయకపోయినా.. ఇలా కాళ్లలో వాపు వస్తుంది. అలసట: కొందరు చీటికీమాటికీ అలసిపోతుంటారు. దాన్ని నిస్సత్తువగా పొరబడుతుంటారు. కానీ, తగినంత విశ్రాంతి దొరికినా శరీరం అలసిపోతున్నదంటే.. అంతర్లీనంగా మీ గుండె సమస్యల్లో ఉన్నట్లే! అలాంటివారు గుండె ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిందే!

# ప్లాస్టిక్ బాటిల్ లో నీళ్లు తాగుతున్నారా.. అయితే డేంజర్ లో పడ్డట్లే?



: ప్లాస్టిక్ బాటిల్ లో మంచినీళ్లు తాగుతున్నారా? అయితే మీరు రోగాలు కొనితెచ్చుకున్నట్లే అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ లో నేరుగా మంచినీళ్లు తాగడం వల్ల... గుండె అలాగే బీపీ సమస్యలు వస్తాయని.. అమెరికాకు సంబంధించిన ఓ ప్రముఖ సంస్థ ప్రకటన చేసింది. మనం బయటకు వెళ్ళినప్పుడు సాధారణంగా వాటర్ బాటిల్ కొనుక్కొని మంచి నీళ్లు తాగుతాం. కచ్చితంగా బయట దొరికే వాటర్ బాటిల్స్ అన్నీ కూడా.. ప్లాస్టిక్ తోనే తయారై ఉంటాయి. తక్కువ ధరలో చిల్డ్ వాటర్ లభించడంతో మనం... ఆ ప్లాస్టిక్ బాటిల్స్ కొనుగోలు చేస్తాం. అయితే అలా ప్లాస్టిక్ బాటిల్స్ లో నేరుగా మంచినీళ్లు తాగడం వల్ల... అనేక రకాల రోగాలు వస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా అధిక రక్తపోటు సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు అమెరికాకు సంబంధించిన నిపుణులు. అధిక రక్త పోటుతో పాటు.. కొంత మందికి గుండెకు సంబంధించిన వ్యాధులు కూడా వస్తాయని హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ బాటిల్స్ తయారీలో... సాధారణంగా బిస్ఫెనాల్ ఎ అనే రసాయనం ఉంటుందని అంటున్నారు. BPA శరీర హార్మోన్ల సమతుల్యతకు ఆటంకం కలిగిస్తుందని చెబుతున్నారు. దీనివల్ల రక్తపోటు పెరగడం, ఇతర హృదయ సంబంధ ప్రమాదాలు సంభవించవచ్చని వార్నింగ్ ఇస్తున్నారు. ఇక్కడితో ఆగకుండా ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు.

# చేదు జ్ఞాపకాలు తొలగించే టెక్నిక్..ఇక అన్ని హ్యాపీ డే... ఎలాగో తెలుసా ?



: సైంటిస్టులు మరో ప్రయోగాన్ని విజయవంతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మనిషి చేదు జ్ఞాపకాలను, నెగిటివ్ ఆలోచనలను, పాత జ్ఞాపకాలు మైండ్ నుంచి తొలగిపోయేలా... కొత్త టెక్నిక్ డెవలప్ చేస్తున్నారు. దాదాపు ఈ కొత్త టెక్నిక్ దశకు వచ్చిందని సైంటిస్టులు ప్రకటన చేశారు. మెమొరీ రి ప్రోగ్రామింగ్ టెక్నిక్ పేరుతో... సైంటిస్టులు ఈ ప్రయోగాలను చేస్తున్నారు. మనిషి జీవితంలో... బాధలతో పాటు సంతోషాలు కూడా ఉంటాయి. మనిషి సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాడు. ఒక మనిషి పాత జ్ఞాపకాలు, అతనికి జరిగిన అవమానాలు, నష్టాలు, నెగిటివ్ ఆలోచనలు లాంటిది మనిషి మెదడులో విపరీతంగా మెదిలితే... చాలా ప్రమాదం. పడుకున్నా, తింటున్న, ఆఫీస్ కు వెళ్లిన, బయటకు వెళ్లినా ఆ నెగిటివ్ ఆలోచనలే... నిత్యం గుర్తుకు వస్తుంటాయి. దీనివల్ల మనిషి పూర్తిగా డిస్టర్బ్ అయి...సులిలిలిసైడ్ వరకు వెళ్తాడు. అయితే అలాంటి ప్రమాదాలు జరగకుండా... మెమొరీ ప్రోగ్రామింగ్ టెక్నిక్ పేరుతో.. సైంటిస్టులు కొత్త ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రోగ్రాం ద్వారా చెడు ఆలోచనలను, చేదు అనుభవాలు, చేదు జ్ఞాపకాలు అన్ని తొలగిపోతాయి. దీనిపై మరింత లోతుగా శోధన చేస్తున్నారు సైంటిస్టులు. ఒకవేళ దీని మార్కెట్లోకి తీసుకు వస్తే.. మనిషి జీవితానికి అన్ని హ్యాపీ డేస్ అని చెప్పవచ్చు. ఈ టెక్నిక్ ఉంటే.. నిత్యం మనిషి.. హ్యాపీగా జీవిస్తాడు. నెగిటివ్ ఆలోచనలు అస్సలు రావు. చాలా పాజిటివ్ గా ఉంటాడు. పడుకున్నా లేదా ఏదైనా పని పైన ఉన్నా... రిలాక్స్ గా ఉంటూ.. జీవితాన్ని గడిపే ఛాన్స్ ఉంటుంది. అయితే ఈ టెక్నిక్ పై జనాలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. నెగిటివ్ ఆలోచనలు తొలగిస్తే చాలా మంచిదని కామెంట్స్ చేస్తున్నారు.



## క్యాబేజీ తింటే గుండె సమస్యలే రావు తెలుసా?
# బరువు తగ్గడం కూడా వెర్రీ ఈజీ..

: తరచూ క్యాబేజీని డైట్ లో చేర్చుకుంటే మన శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. క్యాబేజీని కూర లేదా సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. క్యాబేజీ రెగ్యులర్‌గా కూర లేదా సలాడ్ రూపంలో కూడా తీసుకుంటారు. అయితే ప్రతిరోజు ఎండాకాలం క్యాబేజీ తీసుకోవడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు తెలుసుకుందాం ..

క్యాబేజీలో ఖనిజాలు పుష్కలం ఇందులో విటమిన్ కే కూడా ఉంటుంది. ఇది ఎముక ఆరోగ్యానికి ఎంతో మంచిది. క్యాబేజీలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. దీంతో సీజనల్ జబ్బులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మన శరీరాన్ని కావలసిన మంచి పోషణ కూడా ఇది అందిస్తుంది క్యాడ్బులు బరువు నిర్వహణలో ఉన్నవారు క్యాబేజీ తీసుకోవాలి ఇందులో ఫైబర్ ఎక్కువ శాతం ఉంటుంది కాబట్టి కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. మన దగ్గర క్యాబేజీ తీసుకోవడం వల్ల ఫైబర్ కూడా అందుతుంది. తద్వారా బరువు పెరగకుండా ఉంటారు. ఇది ఆరోగ్యకరమైన స్నాక్ అని కూడా చెప్పొచ్చు. క్యాబేజీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించేస్తుంది. అంతేకాదు వాపు సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రెగ్యులర్ గా క్యాబేజీ తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, అజీర్తి తగ్గిపోతుంది. క్యాబేజీ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ఎఫెక్టీవ్‌గా పని చేస్తుంది. క్యాబేజీ స్నాక్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలెర్ట్.. పరీక్షా ఫలితాలు ఏప్రిల్ 22న విడుదల..

ఆరోగ్యానికి మాత్రమే కాదు. అందమైన స్కిన్ కి కూడా క్యాబేజీని తీసుకోవాలి. ఇందులో విటమిన్ సి ఉంటుంది కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం నిత్య యవ్వనంగా కూడా కనిపిస్తుంది. క్యాబేజీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ కు వ్యతిరేకంగా పోరాడతాయి. తద్వారా మీ ముఖంపై వృద్ధాప్య ఛాయలు ఆలస్యంగా వస్తాయి . క్యాబేజీలో కీళ్ల నొప్పులు తగ్గించే గుణం ఉంటుంది ఇది కీళ్లనొప్పులు ఆర్థరైటిస్ కి వ్యతిరేకంగా ఉంటుంది యాంటీ ఆక్సిడెంట్లు రాడికల్ డామేజ్ కాకుండా కాపాడుతాయి, వయసు వచ్చే వృద్ధాప్య సమస్యలను ఆలస్యం చేస్తాయి ముఖంపై ఉండే నల్ల మచ్చలను కూడా రాను రాను తగ్గిపోతుంది.



రక్తపోటుతో బాధపడుతున్న వారు క్యాబేజీ తీసుకోవాలి ఇది రక్తపోటు స్థాయిలను నిర్వహిస్తుంది పొటాషియం కలిగి ఉంటుంది.



# ప్రతిరోజు పిస్తా పప్పులు
# ఇలా తింటే డాక్టర్ తో పనే ఉండదు!!

:ప్రతిరోజు డ్రైఫూట్స్ తింటే అనారోగ్యసమస్యల బారిన పడాల్సిన అవసరం లేదంటున్నారు వైద్య నిపుణులు. డ్రైఫూట్స్ లో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.వీటిని ఆహారంలో చేర్చుకోవడం ఎంతో ముఖ్యం. అయితే డ్రైఫూట్స్‌లో పిస్తాపప్పు ఒకటి. దీని మనం స్వీట్‌ల్లో, సలాడ్స్, మిల్క్ షేక్‌ల్లో ఎక్కువగా ఉపయోగిస్తాము. పిస్తా పప్పులో పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

పిస్తా పప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

1. పోషక విలువలు: పిస్తా పప్పుల్లో ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %దీ%6, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, రాగి, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిచడంలో కీలక ప్రాత పోషిస్తుంది.

2. గుండెకు మేలు: ప్రతిరోజు గుప్పెడు పిస్తా పప్పు తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిచడంలో సహాయపడుతాయి. అలాగే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

3. బరువు తగ్గడంలో: అధిక బరువు సమస్యతో బాధపడేవారికి పిస్తా పప్పు ఒక మంచి ఎంపిక. ఇందులో ఉండే ప్రొటీన్, ఫైబర్ కడుపు నిండిన భావన ఉంటుంది. దీని వల్ల అతిగా తినాలి అనే కోరిక తగ్గుతుంది. కాబట్టి పిస్తాతో తయారు చేసే ఆహార పదార్థాలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.

4. షుగర్ లెవల్స్ అదుపులో: షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో పిస్తా పప్పుఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరమైన ఆహారం.

5. కంటి చూపు: పిస్తా పప్పుల్లో లుటీన్ , జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయస్సులో వచ్చే కంటి సంబంధిత సమస్యలు, ముఖ్యంగా కంటిశుక్లం రాకుండా చేస్తాయి. కాబట్టి పిస్తా పప్పు తీసుకోవడం చాలా మంచిది.

6. జీర్ణవ్యవస్థ: మలబద్ధకం, గ్యాస్ ఇతర జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా పిస్తా తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను పెంచడం వల్ల జీర్రక్రీయ మెరుగా పని చేస్తుంది. మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది.

7. యాంటీఆక్సిడెంట్లు: పిస్తా పప్పుల్లో టోకోఫెరోల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి సహాయపడుతాయి. దీని వల్ల క్యాన్సర్ , ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

8. మెదడు పనితీరులో: పిస్తా పప్పుల్లో విటమిన్ %దీ%6 పుష్కలంగా లభిస్తుంది.అంతేకాకుండా ఇది మెదడు పనితీరును మెరుగుపరచడంలో, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో బాగా సహాయపడుతుంది.

9. రోగనిరోధక శక్తి: పిస్తా పప్పుల్లో ఉండే విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుచుతుంది. దీంతో పాటు విటమిన్ %దీ%6 రోగనిరోధక కణాల ఉత్పత్తికి, పనితీరులో సహాయపడుతాయి.

10. ఆరోగ్యమైన చర్మం: పిస్తా పప్పుల్లో ఉండే విటమిన్ %జు%, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షిస్తాయి. ఇవి మొటిమలు, మచ్చలు, చర్మం సమస్యలు రాకుండా చేస్తాయి. పిస్తా వల్ల చర్మం ఎల్లప్పుడు యవ్వనంగా ఉంటుంది.

11. ఎముకలు దృఢంగా: పిస్తా పప్పుల్లో ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి కీళ్ళ నొప్పి సమస్యల రాకుండా చేస్తాయి.

12. రక్తహీనత సమస్య: పిస్తా పప్పుల్లో ఐరన్ కూడా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. మహిళలు ప్రతిరోజు తినడం చాలా మంచిది.

కాబట్టి పిస్తా పప్పులను ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే ఏదైనా మితంగా తీసుకోవడం ముఖ్యం. రోజు గుప్పెడు పిస్తా పప్పులు తింటే మంచిది.



# బ్రోకలీ గురించి ఈ విషయాలు తెలుస్తే అసలు విడిచిపెట్టరు..!

: నేటికాలంలో చాలా మంది ఆరోగ్యకరమైన జీవనశైలి వాటు మక్కువ చూపుతున్నారు. ఆరోగ్యంగా ఉండడం కోసం పండ్లు, కూరగాయాలు, సలాడ్స్ వంటివి తినడానికి ఇష్టపడుతున్నారు.అందులో బ్రోకలీ ఒకటి. ఇందులో బోలెడు పోషకాలు ఉంటాయి. ఇది క్రూసిఫెరస్ కుటుంబానికి చెందినది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్రోకలీని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు గురించి మనం తెలుసుకుందాం.

బ్రోకలీ ఆరోగ్య లాభాలు:

క్యాన్సర్ బారీన పడకుండా: బ్రోకలీలో ఉండే సల్ఫోరాఫేన్ వంటి సమ్మేళనాలు కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను తొలగించడంలో కీలక ప్రాత పోషిస్తాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల వంటి సమస్యల బారిన పడకుండా రక్షిస్తాయి..గుండె సంబంధిత సమస్యలు: బ్రోకలీలో ఉండే ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే పొటాషియం రక్తపోటును కంట్రోల్ చేస్తుంది.జీర్ణక్రియవ్యవస్థ పనితీరు: బ్రోకలీలో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ మలబద్ధకం, గ్యాస్, ప్రేగు, కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మంచి బ్యాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది.రోగనిరోధక శక్తి: బ్రోకలీలో విటమిన్ సి పుష్కలంగా దొరుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక ప్రాత పోషిస్తుంది. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా చేస్తుంది.ఎముకలు బలంగా: బ్రోకలీలో విటమిన్ కె, కాల్షియం ఎక్కువగా ఉంటాయి.

ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. విటమిన్ కె ఎముకల సంబంధిత వ్యాధు బారిన పడకుండా సహాయపడుతుంది.చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బ్రోకలీలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఇది చర్మం యవ్వనంగా , ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

కంటి చూపును మెరుగు పరుస్తుంది: బ్రోకలీలో లుటీన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కళ్ళను వయస్సు సంబంధిత క్షీణత నుంచి రక్షించడంలో కూడా సహాయ పడతాయి.బ్రోకలీని ఉడికించి, ఆవిరిలో ఉడికించి లేదా పచ్చిగా సలాడ్‌లలో తీసుకోవచ్చు. కాబట్టి మీ ఆహారంలో బ్రోకలీని భాగంగా చేసుకోవడం చాలా మంచిదని వైద్యులు చెబుతున్నారు. మీరు దీంతో ఎన్నో రకాల వంటలు చేసుకోవచ్చు. పిల్లలు, పెద్దలు తినడం వల్ల ఈ పైన తెలిపిన లాభాలను పొందవచ్చు.

## మామిడి పండు కాల్షియం కార్బైడ్‌తో పండిందా..
## ఈ విధంగా తెలుసుకోండి..?





: వేసవికాలం రాగానే ముందుగా అందరికీ గుర్తొచ్చేది మామిడిపండ్లు. మండే వేడి, చెమట, వడదెబ్బ, నిర్జలీకరణం వంటివి వచ్చినప్పటికీ..సమ్మర్‌లో మామిడి పండ్లకు కూడా బాగా డిమాండ్ ఉంటుంది.అయితే మామిడి పండ్లు సహజంగా తీపిగా ఉన్నప్పటికీ.. కొన్నిసార్లు కాల్షియం కార్బైడ్‌ను ఉపయోగించి కృత్రిమంగా పండిస్తారు. కానీ భారతదేశంలో పండ్లను పండించడానికి కాల్షియం కార్బైడ్ వాడటం నిషేధించారు.భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ (%ఖీూూూ×%) విడుదల చేసే ఎసిటిలీన్ వాయువుతో సంబంధం ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా దీనిని ఉపయోగించడాన్ని నిషేధించింది. ఈ వాయువులో ఆర్సెనిక్, భాస్వరం వంటి హానికరమైనవి ఉంటాయి. అయినప్పటికీ ఈ రసాయనం మార్కెట్‌లోకి ప్రవేశిస్తుంది. దీనిని తరచుగా మామిడి పండ్లను పండించడానికి ఉపయోగిస్తారని సమాచారం. తద్వారా వినియోగదారులకు అనేక ఆరోగ్య ప్రమాదాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు.తొక్కలో ఏకరూపత ఉండేలా చూడండి: మామిడి పండు అంతటా ఏకరూపతతో కనిపించాలి. ఒక భాగం మరొక భాగం కంటే భిన్నంగా కనిపిస్తే.. అది హెచ్చరిక సంకేతం కావచ్చు. మామిడి తొక్క మీద నల్లటి చుక్కలు ఉన్నాయా అని చూడండి. అలాగే మామిడి పండు గట్టిగా ఉండాలి. మెత్తగా ఉండకూడదు (అది ఎక్కువగా పండినట్లయితే తప్ప). పండని మామిడి మెత్తగా అనిపించడం మంచి సంకేతం కాదు.నీటి పరీక్ష: ఒక కూజాలో నీళ్లు నింపి మామిడికాయను అందులో ముంచండి. అది మునిగిపోతే.. సాధారణంగా వెళ్లడం మంచిది. ఎందుకంటే కాల్షియం కార్బైడ్ వాడటం వల్ల మామిడిలో గుజ్జు పరిమాణం తగ్గుతుంది. దీంతో ఇది తేలికగా వెళ్లుతుంది. అందువల్ల అది మునిగిపోకుండా తేలుతుందని నిపుణులు వెల్లడిస్తున్నారు.

**గమనిక: పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. దిశ దీనిని ధృవీకరించలేదు. మీ అవగాహన సం నిపుణులు అందించిన సమాచారం మాత్రమే అందిస్తున్నాం. పై వార్తలో మీకు అనుమానాలు ఉంటే కనుక నిపుణులకు సం ప్రదించగలరు.**

## మార్నింగ్ రన్నింగ్, వాకింగ్ కంటే ముందుగా ఈ తప్పులు అసలే చేయకండి





: మార్నింగ్ రన్నింగ్ , వాకింగ్ అనేది హెల్తీ లైఫ్ కు మంచి అలవాటు. శరీరం, మనసు ఉత్తేజంగా, రోజంతా ఉత్సాహంగా ఉంచడంలో ఈ మార్నింగ్ వాక్, రన్నింగ్, జాగింగ్ ఎంతో ఉపయోగపడతాయి.

అంతేకాదు... అధిక బరువును తగ్గించడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. అయితే, అంతకంటే ముందు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు కూడా కొన్ని ఉన్నాయి. అవి ఏంటంటే...

1) వాటర్ తాగడం తప్పనిసరి... ఎందుకంటే...

వాటర్ తాగకుండా వాకింగ్ వెళ్లకూడదు. ఎందుకంటే రాత్రంతా కనీసం 6 నుండి 8 గంటలపాటు నీరు తాగకుండా ఉండి ఉంటారు. అందుకే మీ శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే ఉదయం నిద్ర లేవగానే కనీసం ఒకటి లేదా రెండు గ్లాసులు నీరు తాగాలి.నీరు తాగకుండా వాకింగ్ వెళ్తే, చమట రావడం వల్ల మీ ఒంట్లో ఉండే కొద్దిపాటి నీరు కూడా చమట రూపంలో బయటికి పోవడం వల్ల కొద్దిసేపట్లోనే మీరు అలసిపోతారు. మీ లక్ష్యాన్ని చేరకుండానే అలసటతో మధ్యలోనే వెనుదిరుగాల్సి వస్తుంది. కాదని ముందుకు వెళ్తే... కళ్లు తిరగడం, కండరాలు నొప్పి రావడం, తలనొప్పి లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది.

2) లైట్ డైట్

చాలామందివ్యాయామం, వాకింగ్ అనగానే ఖాళీ పొట్టతోనే చేయాలి అనే అపోహలో ఉంటారు. కానీ బలహీనంగా ఉండే వారికి లేదా నీరసంగా ఉన్న సమయంలో ఖాళీ కడుపుతో వాకింగ్ కు వెళ్లొద్దు. అలా చేయడం వల్ల త్వరగా అలసిపోతారు. కొన్నిసార్లు నీరసం ఎక్కువైతే కళ్లు తిరిగి పడిపోవడం కూడా జరుగుతుంది.

అందుకే పరిగడుపున తినగలిగే ఏదైనా ఒక పండు, లేదా జ్యూస్ లాంటి లైట్ డైట్ తీసుకుని వాకింగ్ కు వెళ్లాలి.

3) వాకింగ్ కు ముందు తప్పకుండా వామప్

రాత్రి పడుకున్న సమయంలో కొన్ని గంటల తరబడి కండరాల కదలిక లేకుండా శరీరం బిగుతుగా, పట్టేసినట్లుగా ఉంటుంది. అలాగే వాకింగ్ కు వెళ్తే దీర్ఘ కాలంలో మోకాలి నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే, 2 లేదా 3 నిమిషాలు వామప్ చేయడం వల్ల కండరాల్లో చలనం వచ్చి వాకింగ్ చేసేట ప్పుడు ఇబ్బంది లేకుండా ఉం టుంది. పాదాలు, మడమ, చేతులు, భుజాలు, నడుం అటు ఇటు తిప్పినా చాలు... ఆ తర్వాత అరగంట మీ శరీరం మీ మాట వింటుంది. సమస్యలు లేకుండా చూసుకుంటుంది.

4) టీ, కాఫీలు వద్దు... లెమన్ వాటర్, జీర వాటర్ ముద్దు

కొంతమందికి నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ వాకింగ్ కు వెళ్ళే ముందు అవి తాగ డం మంచిది కాదు. ముఖ్యంగా కాఫీలోని కెఫైన్ మీ ఒంట్లోని నీటి శాతాన్ని పీల్చుకుంటుంది.

దానికితోడు వాకింగ్ చేసేట ప్పుడు వచ్చే చమట వల్ల బాడీ త్వరగా డీహైడ్రేట్ అయి అంతే త్వరగా అలసిపోతారు.

అది మీ లక్ష్యాన్ని దెబ్బ తీస్తుంది. ఒకవేళ టీ, కాఫీలు అల వాటు ఉంటే, వాటి స్థానంలో నిమ్మకాయ నీరు లేదా జీర వాటర్ లాంటివి తాగాలి.

లెమన్ వాటర్ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. జీర వాటర్ జీర్ణ శక్తిని ఇంప్రూవ్ చేస్తుంది.



## తెల్ల రాగులతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు.. ఏంటో తెలుసుకోండి!

కరోనా మహమ్మారి తర్వాత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపు తున్నారు. ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవరుచు కోవటంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాలను తినేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా మిల్లెట్స్‌ను అధికంగా తింటున్నారు.

చిరు ధాన్యాల్లో అనేక రకాలు ఉన్నాయి. ఇందులో చాలా మంది తినేవాటిల్లో రాగులు కూడా ఒకటి. ఇక రాగుల అనగానే మనకు ఎరుపు రంగులో ఉండేవి గుర్తుకు వస్తాయి. కానీ తెలుపు రంగులో ఉండే రాగులు కూడా ఉంటాయి. వీటి వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తెల్ల రాగుల్లో జింక్, క్యాల్షియం అధికంగా ఉంటాయి.

అందువల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచుతాయి. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు తెల్ల రాగులతో జావ చేసి తాగుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే తెల్ల రాగులతో చేసిన జావ శరీరానికి చలువ చేస్తుంది. వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారు. తెల్ల రాగుల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది.

రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రాగులు ఎంతో మేలు చేస్తాయి. తెల్ల రాగుల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది.

డయాబెటిస్‌ను అదుపులో ఉంచుతుంది. తెల్ల రాగుల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. శరీరం యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499